RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :355 | పేజీలు 8

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 | epaper.manasakshi.in | వెల: రూ. 1.00



# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

- రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి
- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:,మనసాక్షి:** పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు– భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు– ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు– కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ–ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు–, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు.

సీఎంతో పాటు– ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం




జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్

మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం




విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం

అడవుల రక్షణ కోసంఎందరో ప్రాణత్యాగం

అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ

## నగరంలో కుంభవృష్టి



2లో

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు అధికారులను అప్రమత్తం చేసిన సిఎం సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం


**మెదక్ జిల్లా కేంద్రం జలమయం**

మెదక్ జిల్లా కేంద్రంలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన వాన రెండుగంటల పాటు ఏకధాటిగా కురిసింది. మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి జలమయమైంది. రాందాస్‌చౌరస్తా, మహాత్మాగాంధీ రోడ్డు, ఆటోనగర్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారిపై మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. గాంధీనగర్‌లో పలు ఇళ్లలోకి నీళ్లు చేరాయి.

## గ్రూప్-1పై అప్పల్ చేయనున్న టిజి పిఎస్‌సి



**హైదరాబాద్:,మనసాక్షి:** గ్రూప్–1 పరీక్షపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయనున్నట్లు– తెలుస్తోంది. వారం రోజుల్లో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు– సమాచారం. రీవాల్యుయేషన్ చేస్తే టెక్నికల్ సమస్యలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సింగల్ బెంచ్ తీర్పు కాపీపై లీగల్ టీ–మ్ గ్రౌండ్స్ ప్రిపేర్ చేస్తోంది. గ్రూప్–1 నియామకాల్లో లోపాలు లేవని ౼ుఏ౼ూఈ వాదించడానికి సిద్ధం అయ్యింది.




## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

కేసులో ముగిసిన విచారణ..

తీర్పు రిజర్వ్ చేసని సుప్రీం



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

### కేంద్ర కమిటీ సభ్యుడు మోదెం బాలకృష్ణ మృతి

**ఛత్తీస్‌గఢ్:,మనసాక్షి:**మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, వరంగల్ జిల్లాకు చెందిన మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా మ్మొత్తం 10 మంది మృతిచెందారు. మనోజ్ పై గతంలో రూ.2 కోట్ల రివార్డు ప్రకటించారు. అలాగే ఒడిశా స్టేట్ మావోయిస్టు పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న ప్రమోద్ యారఫ్ పాండు సైతం హతమైనట్లు తెలుస్తోంది.గరియాబంద్ జిల్లాలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌తో మావోలకు పెద్ద ఎదురుదెబ్బే తగిలినట్లు అయ్యింది. ప్రస్తుతం అక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఎదురుకాల్పులు ముగిసిన తరువాతే మృతులపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ తదితరులు
- మహా గవర్నర్‌గా రాజీనామా..
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము




గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను ఢిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది.



## నేపాల్ భవితపై అనిశ్చితి

కాఠ్‌మాండూ: నేపాల్ భవితవ్యంపై అనిశ్చితి కొనసాగుతోంది. తాత్కాలిక ప్రధాని ఎంపికపై గురువారం అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్, జెన్–జెడ్ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల్లో ఏకాభిప్రాయం కుదరలేదు. ప్రజలంతా ప్రశాంతంగా ఉండాలని, సంక్షోభానికి రాజ్యాంగ పరిధిలో పరిష్కారం కనుగొంటామని చర్చల అనంతరం అధ్యక్షుడు ప్రకటించారు. మరోవైపు దేశమంతటా ప్రశాంత వాతావరణం నెలకొంది. కర్ఫ్యూను కొద్ది గంటలపాటు సడలించారు. ఇక జైళ్ల నుంచి పరారైన ఖైదీల సంఖ్య 15,000కు చేరుకుంది. ఓ జైలువద్ద పరారీకి ప్రయత్నించిన సందర్భంగా ఖైదీలు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణ జరిగి కాల్పుల్లో ముగ్గురు మరణించారు. సోమవారం ప్రారంభమైన ఘర్షణల కారణంగా ఇప్పటిదాకా మరణించిన వారి సంఖ్య 34కు చేరుకుంది. 1,338 మంది గాయపడ్డారు. రామెచ్ఛాప్ జిల్లా జైలువద్ద జరిగిన ఘర్షణలో ముగ్గురు ఖైదీలు మరణించగా..
13 మంది గాయపడ్డారు.




## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి

ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

**హైదరాబాద్:,మనసాక్షి:** గ్రూప్–1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు– పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ– పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది.

గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు– గ్రూప్–1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానం టూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

న్యూఢిల్లీ:పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమేటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు.
అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు- కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి.
మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు- చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.

## లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

నెల్లూరు: ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు- దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు
పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు-న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ- ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు .

## తొలిసారి రైలొచ్చింది.. ఎన్నో ఏళ్ల కల నెరవేరింది



ప్రకాశం: జిల్లాలోనడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా కనిగిరి సమీపంలోని యడవల్లికి గూడ్స్ రైలు చేరుకుంది. బిలాస్‌పూర్ నుండి వచ్చిన ఈ రైలు మార్గం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని తీసుకువచ్చింది. డిసెంబర్ మొదటి వారంలో కనిగిరి వరకు రైళ్లు వస్తాయని అధికారులు తెలిపారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. అక్కడ కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది, తొలిసారి రైలు పరుగులు తీసింది. మొదటిసారిగా వచ్చిన రైలుకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.. మరో మూడు నెలల్లో పూర్తిస్థాయిలో రైళ్లు తిరుగతాయనే ఆనందంలో ఉన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ప్రజలకు నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైలు మార్గం ఎన్నో ఏళ్ల కలగా మిగిలింది.. అయితే ఎట్టకేలకు ఆ మార్గంలో పనులు వేగవంతం కావడంతో రైలు కూతలు వినిపిస్తున్నాయి. కనిగిరి వరకు రైలు పట్టాలు, స్టేషన్ల నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి.

ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్ నుంచి ఓ గూడ్స్ రైలు కనిగిరి సమీపంలోని యడవల్లికి చేరుకుంది. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనుల కోసం ఈ రైలు వచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఆనందంలో ఉన్నారు.. ఆ రైలుకు స్వాగతం పలికారు. ఈ రైలు బిలాస్‌పూర్ నుంచి 30 పెట్టెలతో వచ్చింది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు కావలసిన ట్రాక్‌లు, ఇతర సామాగ్రిని ఈ రైలులో తీసుకొచ్చారు. ఈ రైలు మార్గంలో భూసేకరణ సమస్యలు తీరడం, క్వారీ సమస్య పరిష్కారం కావడంతో రైలు మార్గం త్వరలో అందుబాటులోకి రానుంది. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో స్థల సేకరణకు సంబంధించిన పరిహారం రూ.7 కోట్లు చెల్లించడంతో సమస్యలు పరిష్కారం అయయ్యాయి. రైల్వే లైన్ పనులు ఊపందుకున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కనిగిరికి రైళ్లు వస్తాయని తహసీల్దార్ రవిశంకర్ అంటున్నారు. దీంతో కనిగిరి ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది.

కనిగిరి దగ్గరలోని శంకవరం దగ్గర ఈ రైలు మార్గంపై క్వారీ నిర్వాహకులు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో వంతెన నిర్మాణం ఆగిపోయింది. దీంతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి క్వారీల నిర్వాహకులతో చర్చలు జరిపారు, వారితో సమస్యలపై మాట్లాడారు. సమస్యను పరిష్కరించడంతో వంతెన నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. యడవల్లి, పోలవరం రైలు నిలయాలతో పాటు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి కనిగిరికి రైళ్లు వస్తాయని రైల్వేశాఖ అధికారులు కూడా చెబుతున్నారు.

ప్రకాశం జిల్లాలోని దర్శి, పొదిలి వరకు రైల్వే మార్గం పనులు దాదాపుగా పూర్తయ్యాయి.. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మిగిలిన పనుల్ని కూడా ఈ ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. కనిగిరి వైపు పనులు జరుగుతున్నాయి.. యడవల్లి రైల్వే స్టేషన్‌కు సంబంధించిన పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ రైలు మార్గంలో నడికుడి నుంచి కనిగిరి వరకు దాదాపు 145 కిలో మీటర్ల మేర రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. యడవల్లి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్, అధికారుల గెస్ట్ హౌస్‌లు, సిగ్నల్ కార్యాలయం, ప్రయాణికులు కూర్చోడానికి బల్లలు, తాగునీటితో వంటి వసతుల పనులు జరుగుతున్నాయి. అటు పామూరు మండలం రావిగుంటపల్లి వరకు ట్రాక్ సిద్ధమైందని చెబుతున్నారు.

## యూరియా బదులు దీన్ని దర్జాగా వాడుకోవచ్చు..



ఏపీ: యూరియా కొరత వేడి రాజుకుంటున్న వేళ, ప్రభుత్వం రైతులకు నానో యూరియాను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా యూరియా బస్తాల మోత ఇక ఉండదు. కేవలం అర లీటరు నానో యూరియాతోనే ఎకరానికి సరిపోతుంది. దీని వాడకంపై వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పిస్తోంది. గతేడాది కంటే ఈ ఏడాది నానో యూరియా వాడకం పెరిగింది. ప్రభుత్వం యూరియా కొరత లేదంటే.. ప్రతిపక్షాలు మాత్రం రైతులకు సకాలంలో యూరియా అందడం లేదని చెబుతున్నాయి. అయితే రైతులు ఇకపై యూరియా కోసం ఎదురు చూడకుండా, షాపుల దగ్గర గంటల తరబడి నిలబడకుండా సరికొత్త ఆలోచన చేసింది ప్రభుత్వం. రైతులకు యూరియా కష్టాల నుంచి బయటపడేసేందుకు నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. యూరియా బస్తాలను మోసుకెళ్లే పనిలేకుండా.. జస్ట్ అర లీటరు నానో యూరియా వాడితే సరిపోతుంది అంటున్నారు. కేవలం రూ.225కు కొనుగోలు చేయొద్దు.. ఇది పంటలకు పోషకాలను అందిస్తుంది. వరి, పత్తి వంటి పంటలపై నానో యూరియా పిచికారి చేయొచ్చంటున్నారు. రాష్ట్రంలో రైతులకు అవగాహన కల్పిస్తుండటంతో నానో యూరియా వాడకం బాగా పెరిగింది. నానో యూరియా వాడకం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ఇది పైరుకు పోషకాలను అందిస్తుంది.. రైతులు దీనిని ఉపయోగించి మంచి దిగుబడి పొందవచ్చు.

తెలుగు రాష్ట్రాల్లో రైతులు యూరియా వాడకం విషయంలో ఇంకా పాత పద్ధతినే ఫాలో అవుతున్నారు.. నానో యూరియాతో ఉపయోగం ఉన్నా సరే ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. వ్యవసాయానికి సంబంధించి శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడమని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు, అర లీటరు నానో యూరియాలో ఉంటాయంటున్నారు. యూరియా గుళికల రూపంలో ఉంటే.. నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. సాధారణంగా రైతులు ఉపయోగించే యూరియాలో కణాల పరిమాణం 2.8-4 మిల్లీ మైక్రాన్లు ఉంటే.. అందులో మొక్కకు 30 శాతం వరకు మాత్రమే చేరుతుంది. మిగిలిన యూరియా వృథానే (నీటిలో, భూమిలో కలిసి కాలుష్యం చేస్తుంది) అంటున్నారు.

అదే నానో యూరియా కణాల పరిమాణం 32 నానో మైక్రాన్లు ఉంటుంది.. ఏకంగా 80 శాతం పైగా మొక్కకు చేరుతుంది అంటున్నారు.. నానో యూరియా వల్ల వృథా ఉండదు, కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. రైతులు ఉపయోగిస్తున్న సాధారణ యూరియా వేర్ల ద్వారా మొక్కకు అందడానికి ఆలస్యం అవుతుంది. నానో యూరియా జస్ట్ అలా మొక్కల ఆకులపై పిచికారి చేయగానే నేరుగా పత్రహరితానికి చేరి వెంటనే ప్రభావం చూపిస్తుంది అంటున్నారు శాస్త్రవేత్తలు. ఒక్క ఎకరాకి జస్ట్ అర లీటర్ నానో యూరియా చాలు.. దీన్ని లీటర్‌కు 4 ఎంఎల్ చొప్పున 120 లీటర్ల నీటిలో కలపాలని సూచిస్తున్నారు. దీనిని డ్రోన్ ద్వారా అయితే కనుక ఎకరానికి 350-400 ఎంఎల్ సరిపోతుంది.

యూరియా బస్తా (45 నుంచి 50 కిలోలు) ధర రూ.266 ఉండగా.. వ్యాపారులు రూ.100 అదనంగా వసూల చేస్తే మొత్తం రూ.366 పడుతుంది. రవాణా ఖర్చు నుంచి పొలంలో చల్లేందుకు కలిపి బస్తాకు మొత్తం ఖర్చు రూ.700 వరకు అవుతుంది. దీని బదులుగా నానో యూరియా అర లీటర్ రూ.225కే వస్తుంది.. బస్తాలు మోయాల్సిన పని కూడా లేదు. తక్కువ ఖర్చులోనే నాన యూరియాను ఉపయోగించొచ్చు. రైతులు ఉపయోగించే యూరియా గుళికల వల్ల మొక్కలు పచ్చగా అవుతాయి.. నానో యూరియా ఉపయోగిస్తే మొక్కలు పచ్చగా రావు. ఈ అపోహ వల్లే చాలామంది రైతులు నానో యూరియా ఉపయోగించడం లేదని శాస్త్రవేత్తలు అంటున్నారు. నానో యూరియాను పూత, గింజ దశలో పిచికారీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయంటున్నారు. నానో యూరియా, నానో జింక్ కూడా పిచికారీ చేసుకోవచ్చు అంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ ద్వారా నానో యూరియా వాడకంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## ఇకపై రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయి..

ఏపీ: రైలు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక.. ఆ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇకపై మరో స్టేషన్‌లో ఆగనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కీలక ప్రకటన చేశారు. త్వరలో అత్తిలి రైల్వే స్టేషన్‌లో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయని చెప్పారు. కరోనా తరువాత ఆగిన రైళ్లను తిరిగి ఆపేందుకు (హాల్ట్) రైల్వే అధికారులతో మాట్లాడగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. అత్తిలిలో పూరీ-తిరుపతి, కాకినాడ-చెన్నై సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లు ఆగుతాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు చెప్పారు. స్థానికులు రైళ్లు ఆగడం లేదని చెప్పడంతో వెంటనే స్పందించి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేయగా అంగీకారం తెలిపారన్నారు. ఈ మేరకు ఒకటి రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వస్తాయన్నారు. 'అత్తిలి రైల్వే స్టేషన్‌లో ఎక్స్ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని స్థానికులు కోరిన అభ్యర్థనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, రెండు ఎక్స్ప్రెస్ రైళ్లు అత్తిలిలో ఆగేలా అనుమతులు సాధించటం ఆనందంగా ఉంది. గత ఎన్నికల ప్రచారంలో అత్తిలి ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాను , త్వరలోనే మరికొన్ని ఎక్స్ప్రెస్ రైళ్లు కూడా ఇక్కడ నిలిచేలా చర్యలు తీసుకుంటాను. పూరి - తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు (17479/17481) ఉదయం 9.53.. తిరుపతి - పూరి ఎక్స్‌ప్రెస్ రైలు (17480/17482) రాత్రి 20.33.. చెంగల్‌పట్టు - కాకినాడ ఎక్స్‌ప్రెస్ రైలు (17643) ఉదయం 4.33.. కాకినాడ - చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైలు (17644) సాయంత్రం 16.33 గంటలకు అత్తిలి స్టేషన్‌లో ఆగుతాయి' అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ట్వీట్ చేశారు. మరోవైపు చెన్నై-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలు నరసాపురం వరకు పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని.. కొన్ని సాంకేతిక సమస్యల కారణం గా ఇప్పటి వరకు ఆలస్యమైందని చెప్పారు. ప్రస్తుతం నడుస్తున్న నరసాపురం-అరుణాచలం వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు మరో నెల పొడిగిం చినట్లు తెలిపారు. తాను ఈ రైలును రెగ్యులర్‌గా మార్చాలని కోరానని.. సానుకూల స్పందన వచ్చిందని చెప్పుకొచ్చారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

**బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్**

**వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు**

హైదరాబాద్:తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.
పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా..
తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు- , 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు-న్నట్లు- వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.
అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు.
ప్రాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.
మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళు_న్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు.



## సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట

**ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేత**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.
సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు- సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది.ఈ పిటిషన్‌దారు వికాస్ త్రిపాఠి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్‌పై వాదన వినిపించారు. ముందుగా పౌరసత్వ పరిమితిని పూర్తి చేయాలని, తర్వాత వారు ఆ ప్రాంత నివాసి అవుతారని పేర్కొన్నారు. 1980లో రేషన్ కార్డు లేదా పాస్‌పోర్ట్ నివాస పత్రంగా ఉండిఉంటుందని అన్నారు. ఆమె భారతీయ పౌరురాలైతే.. 1982లో ఆమె పేరును ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. అప్పుడు ఎన్నికల సంఘం రెండు పేర్లను తొలగించిందని, ఒకటి విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సంజరుగాంధీది, మరొకటి సోనియాగాంధీదని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం తప్పును గుర్తించిందని, ఓటర్ల జాబితా నుండి ఆమె పేరును తొలగించాలని ప్రయత్నించిందని నారంగ్ అన్నారు. 1980 సెప్టెంబర్ 4న న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో ఆమె చేర్చారని, అనంతరం 1982లో తొలగించారని అన్నారు. భారత పౌరసత్వం పొందిన తర్వాత 1983లో తిరిగి నమోదు చేయబడిందని అన్నారు. 1983లో సోనియాగాంధీ భారత పౌరసత్వం పొందారనే ఆరోపణపై దర్యాప్తు కోసం పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిఎన్ఎస్ సెక్షన్ 175(4) కింద ఈపిటిషన్ దాఖలు చేయబడింది.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

హైదరాబాద్: కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు-
దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

హైదరాబాద్:విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులోఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 వ తేదీన అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఇదే రోజు 1730 వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయి తెగకు చెందిన 360 మంది కేజ్రి చెట్లు- రక్షించుటకు తమ ప్రాణ త్యాగం చేసారని మంత్రి తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధినిర్వహణలో వన సంపద సంరక్షణ కొరకు జీవితములను త్యాగము చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటు-న్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1984వ సంవత్సరము నుండి ఇప్పటివరకు 22మంది అటవీ సిబ్బంది ధైర్య సాహసాలతో అంకిత భావంతో పనిచేసి అటవీ నేరములకు పాల్పడిన నేరస్తులను పట్టు-కొనుటలో, అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించినారని ఈ సందర్భంగా వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు.అదేవిదంగా అడవులు మరియు వన్య ప్రాణులను రక్షించటంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధికారులు తమ శాయశక్తుల కృషి చేసి అటవీ రక్షణలో భాగంగా 2014 నుండి 2025 జూలై మాసం వరకు టేకు అలాగే మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను అలాగే 10375 అటవీ భూ ఆక్రమణ కేసులను కూడా పెద్దసంఖ్యలో నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 2025 సంవత్సరంలో రూ. 149.66 కోట్ల కలపకు గాను 96813 కేసులు నమోదు చేసి రూ.లు 51.50 కోట్ల జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు.

# న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం

**సూర్యాపేట , సెప్టెంబర్ 11, మనసాక్షి**




ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సహాయం అందించడానికి న్యాయ సేవాధికార సంస్థ ముందు ఉంటుందని సివిల్ జడ్జి %ం% జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఫర్హీన్ కౌసర్ అన్నారు. పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక సూర్యాపేట కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం లో మహిళా శిషు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తో సమన్వయం గా అవగాహన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జరిగింది ముఖ్య అతిధిగా సివిల్ జడ్జి %ం% జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఫర్హీన్ కౌసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,గృహహింస కేసుల గురించి మహిళలకు అవగాహన కల్పించి భార్యకు భర్త నుండి కల్పించే భరణం గురుంచి వివరించారు.

జిల్లాలో మహిళ లేనిదే జీవం లేదని ఎంతో ఓర్పు సహనం కలిగి ఉంటారని అలాంటి మహిళలు ఎంతో వేధింపులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి మాట్లాడుతూ సృష్టిలో మహిళల పాత్ర చాలా కీలకం అని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు మహిళల రక్షణకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చారని 18 సంవత్సరాల లోపు అమ్మాయిలు జోలికి పోతే పోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు విదిస్తుంది అని పెళ్ళైన తర్వాత అత్త ఇంటి నుండి భర్త నుండి వేధింపులు ఉంటే గృహహింస చట్టాలను తెచ్చారని అదేవిదంగా మహిళలు పనిచేసే చోట ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పనిచేసుకోవాలని పని ప్రదేశాలలో ఎలాంటి లైంగిక వేధింపులు జరగకుండా ఉండాలని పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం తీసుకొచ్చారని ఇలా అనేక రకాలుగా మహిళల రక్షణ కోసం చట్టాలు ఉన్నాయని వాటిని తెలుసుకొని ఉపయోగించుకోవడం కోసమే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఇలా మీరు కూడా సమాజంలో అందరికి చేరువ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి లింగయ్య,మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రాజు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బి వెంకటరత్నం, బి ప్రవీణ్ కుమార్,పెండం వాణి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి,వినోద్, డి ఎల్ ఎస్ ఏ మెంబర్స్ మధు, వెంకటేశ్వరరావు, సందీప్, మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ లిటరసి తేజస్విని భవ్య, పాల్గొన్నారు.

# చింతపల్లి ఎక్స్ రోడ్‌పై జాతీయ జెండా ఆవిష్కరణ

**చింతపల్లి. సెప్టెంబర్ 11 మనసాక్షి.**



చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎక్స్ రోడ్డుపై ఇటీవల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ప్రతినిత్యం తొమ్మిది గంటల సమయంలో జాతీయ గీతాలాపన మైక్ సెట్ ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా పర్మినెంట్ గా త్రివర్ణ పతాక జెండాను కూడా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో గురువారం పర్మినెంట్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ వారి ఆశ సాధనలో అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని. అందుకోసం మహనీయుల ఆశ సాధనలో ముందుకు వెళ్లాలనే లక్ష్యంతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతినిత్యం చింతపల్లి ఎక్స్ రోడ్ పై జాతీయ గీతం ఆలపించడం జరుగుతుందన్నారు. ఆ సమయంలో ప్రతి ఒక్క భారతీయుడు గీతా లాపన ఆలపించడంతో పాటు జాతీయ జెండాకు వందనం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వందనపు ఆంజనేయులు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్, చెట్లపల్లి ప్రసాద్, దాచేపల్లి మధు, ఆగిరి రవి, ఆగిరి శ్రీనివాస్, ఆగిరి నరేందర్, కోమరిశెట్టి వినోద్ నాళ్ల శివకుమార్, బచ్చు సురేష్, తెరెడ్డిపల్లి కిషోర్, కుంచకూ రి రాము, వీర మల్ల యాదయ్య, నీల వెంకన్న, వూ రేశ్రీనివాస్ విక్రమ్ సింగ్, వెన్నం శేఖర్, కొప్పుల శ్రీనివాస్, మల్లారెడ్డి, షరాబు వెంకటయ్య, ఆగు తోట జంగయ్య, సిద్ధ కృష్ణయ్య, ముంతాజ్ పాల్గొన్నారు.

# కార్యదర్శులతో ఇన్చార్జి ఎంపీడీవో సమీక్ష



**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 11: (మన సాక్షి):**

శంకర్‌పల్లి మండల పరిధిలోని మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, టిఎఎస్, ఎఫ్ఎఎస్ లతో ఇన్చార్జి ఎంపీడీవో గోపాలకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధిహామీ పథకం, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణము, వన మహోత్సవము, ప్రభుత్వ కార్యాలయాలలో సోలారైజేషణ్ చేయుటకు వివరములు సమర్పించుట గురించి అధికారులకు తెలియజేశారు.

# చింతపల్లి మండలంలో భారీ వర్షం
## రైతన్నలు ఆనందం

**చింతపల్లి. సెప్టెంబర్ 11 మన సాక్షి.**



చింతపల్లి మండలంలో ని పలు గ్రామాల రైతులు లక్షలాది రూపాయలు వెచ్చించి పత్తి పంటలు సాగు చేశా రు. అయితే గత 15 రోజుల నుండి సరైన వర్షం లేకపోవడంతో వేసిన పత్తి చేలుఒక్కసారిగా వాడుపట్టాయి. దీంతో రైతులు యూరియా అడుగు మందులు వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. వాతావరణ శాఖ చెప్పిన విధంగానే భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేయడంతో రైతుల్లో కొంత ఆనందం కలిగింది. గురువారం ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు జరిగి భారీ వర్షం పడడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. దీంతో తాము పడ్డ కష్టం ఫలించనిందని దసరా దీపావళి వరకు పత్తి చేతికి రానుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో రైతులకు పెట్టుబడి అందించిన వ్యాపారస్తుల సైతం ఊపిరి పీల్చుకుంటున్నారు.

# స్మారక సభను విజయవంతం చేయండి
## మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హెచ్ హనుమంతరావు

**శాలిగౌరారం సెప్టెంబర్ 11 మనసాక్షి**



నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో నాటి నిజాం నిరంకుశ తత్వానికి అసువులు బాసిన పదిమంది అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన అమర వీరుల స్మారక స్థూపం ఆవిష్కరణ, బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు, ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా గురువారం స్థూపా ఆవిష్కరణ సభ ప్రాంగణను ఏర్పాట్లను వారు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వి. హనుమంతరావు,ఎమ్మెల్యే మందుల సామేలు, డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ వల్లాల గ్రామంలో 10 మంది విద్యార్థులు 1948లో జాతీయ జెండాను పాఠశాలలో ఎగరవేసినందుకు, రజాకార్ల చేతుల్లో బలైపోయారన్నారు. అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపావిష్కరణ ,బహిరంగ సభ కార్యక్రమానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ , ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, చామల కిరణ్ కుమార్ రెడ్డి , రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు వివిధ హెూదాలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శాలిగౌరారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నరసింహ, మాజీ సర్పంచులు ఇంతియాజ్ ,భూపతి వెంకన్న, దండ అశోక్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు మాధగోని రామలింగయ్య, నోముల జనార్ధన్, కట్టంగూరి సురేందర్ రెడ్డి ,వేముల గోపీనాథ్,బొమ్మగాని రవి,తరాల శ్రీనివాస్, పడాల రమేష్, సుల్తాన్ యల్లయ్య, అంజి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# బొత్తలపాలెం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఉత్తమ అవార్డు

**దామరచర్ల సెప్టెంబర్ 11 మన సాక్షి**



మండల పరిధిలోని బోత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులను నిర్వహిస్తున్నటువంటి పోతురాజు నరహరి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును గురువారం నాడు అందుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడతూ, ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవార్డును ప్రతిభ,నిబద్ధత,విద్యార్థుల పట్ల అంకితభావం,సమగ్ర విద్యా సేవలకు కేటాయించడం గుర్తింపుగా భావిస్తున్నానని ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం పేద- మధ్యతరగతి విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్య,వసతి అవకాశాలను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందే విధంగా కృషి చేస్తు,వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుంగా విధులను నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకి తన తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

# అర్ధశాస్త్ర అధ్యాపకులు నాగరాజుకు డాక్టర్ రేట్



**రామసముద్రం సెప్టెంబర్ 11మనసాక్షి**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లోని ఏపీ మోడల్ స్కూల్ అర్ధశాస్త్ర అధ్యాపకులుగా పనిచేయుచున్న కేపీ నాగరాజు ఆసియా ఇంటర్నెషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు ఎడ్యూకేషన్ %ం%సోషల్ సర్వీస్ కింద ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలోనే మొట్ట మొదటి స్కౌట్ %ం%గైడ్స్ ను విద్యార్థులకు ఏర్పాటు చేశానని జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో స్కౌట్ కు విద్యార్థులు పాల్గొనే విధంగా కృషి చేసానన్నారు. ఇది వరకే మండల,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందానన్నారు. వృత్తి పట్ల అంకితబావం కలిగిన వ్యక్తి నన్నారు. నాగరాజు కి డాక్టర్ రేట్ రావడంతో వీరికి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# విపక్షాలకు నిద్ర లేకుండా చేస్తున్న సూపర్ సిక్స్

**రామసముద్రం సెప్టెంబర్ 11 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా సూపర్ సెక్స్ పథకాలు ఎలక్షన్ల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఏ ఉా ది ల ో ే ఎ అమలుచేసిన కూటమి ప్రభుత్వం ప్రజలతో కలిసి సంబరాలు జరుపుకుంటే. చూడలేని విపక్ష నేతలు గగ్గోలు పెడుతున్నారని, మదనపల్లి వైసిపి ఇన్చార్జ్ అనంతపురంలో జరిగిన సభపై విమర్శలు చేయడం మంచిది కాదని రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్. జె. వెంకటేష్ మండిపడ్డారు. గురువారం మదనపల్లిలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు మాన ప్రాణాలకు రక్షణ లేకుండా భయభ్రాంతులతో గడిపారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాలే కాకుండా అమరావతి, పోలవరం నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి పార్టీ నేతలకు ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో హంద్రీనీవా కాలువలో ఎప్పుడు నీరు పారలేదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల వలన కుప్పం కు నీరు చేరుతోందని అన్నారు గత వైసీపీ పాలనలో సినిమా సెట్టింగులు వేసి నీరు వచ్చినట్లుగా ఫేక్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. మదనపల్లి వైసీపీ నాయాకుడు నిస్సార్ అహ్మద్ మాత్రం కరోనా సమయంలో ప్రభుత్వం గొప్పగా చేసిందని చెబుతున్నారని, అంత గొప్పగా చేసి ఉంటే డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన నేరానికి పిచ్చివాన్ని చేసి ప్రభుత్వం హత్య చేసిందని, తిరుపతి రుయా హాస్పిటల్ లో ఆక్సిజన్ అందక అనేకమంది మరణించారని గుర్తుచేశారు. మద్యం ధరలు వైసీపీ ప్రభుత్వం పెంచిందని చెప్పిన నేరానికి మదనపల్లెలో ఓం ప్రకాష్ అనే దళితున్ని చంపేశారని, ప్రతిపక్షంలో ఉన్న వాళ్ళు హుందాగా ప్రవర్తించాలని సూచించారు. తీవ్ర ఫ్రస్టేషన్ లో జగన్మోహన్ రెడ్డి కాలం వెళ్లబుచ్చుతున్నాడని, పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపోదని గ్రహించాలని ఎద్దేవా చేశారు. మరోసారి అనంతపురం సభకు విచ్చేసిన ప్రజలందరికీ విజయవంతం చేసిన కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాదెళ్ల రామచంద్ర నాయుడు, రెడ్డప్ప, రమణ,బద్దెల రాజన్న,గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు
## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్11,మన సాక్షి:**



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ సంఘటన జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం నారాయణపురం వెళ్లే మార్గంలో చోటు చేసుకుంది.బస్సు డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నల్గొండ డిపో కి చెందిన %ు+.05గ%0045 నంబర్ గల ఆర్టీసీ బస్సు నల్లగొండ నుండి చౌటుప్పల్ కి వెళ్ళే సమయంలో జనగాం వద్ద ముందుగా వెళ్తున్న కారును ఓవర్ టేక్ చేసే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది.దీంతో బస్సు రోడ్డు పక్కకు ఒరిగింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.కారును తప్పించపోయే క్రమంలో బస్సు అదుపు తప్పడానికి కారణమని ప్రయాణికులు తెలిపారు.బస్సులో 100 మంది కి పైగా ప్రయాణికులు ఉన్నారు.కానీ అదృష్టవశాత్తూ బస్సులో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.కాగా, తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

**గోదావరిఖని సెప్టెంబర్ 11 మన సాక్షి**



రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం : ఎంపిడిఓ సత్తయ్య

**కంగ్టి, సెప్టెంబర్ 11, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా మండలం తడ్కల్‌లోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులతో ఎంపీడీవో సత్తయ్య వాలీబాల్ ఆటను ఆడారు. అంతకుముందు స్థానిక హాస్టల్ సందర్శించి, పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల రెస్ట్ రూమ్స్, రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని చెప్పారు. అనంతరం విద్యార్థులకు బ్యాగ్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సంతోష్ జాదవ్, సిబ్బంది కృష్ణ జైపాల్, విద్యార్థులు ఉన్నారు.

# 13 న జాతీయ లోక్-అదాలత్

**సూర్యాపేట సెప్టెంబర్ 11మనసాక్షి**



రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు అని క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే... రాజమార్గం! కావున సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ కోరారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.... క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్- అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపుల కు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని ఈ విషయం పైన అవగాహన కల్పించాలని కోరారు.

# కర్షకులకు కష్టం తెచ్చిన యూరియా





**పెన్ పహాడ్ సెప్టెంబర్ 11 మనసాక్షి:**

కర్షకుల కష్టంపై ఎవరు మాట్లాడరేం అని యూరియా కొరత పై ప్రత్యక్ష పాత్ర ఏమిటి అని పలువురు రైతులు తమ ఆవేదనను గురువారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల మన సాక్షి దినపత్రిక ప్రతినిధితో పలువురు రైతులు ఆవేదనతో మాట్లాడుతూ యూరియా కోసం రైతుల కష్టాలు తీవ్రమవుతున్నాయి యూరియా దొరకకపోవడంతో నాటు పెట్టిన పొలం గంటగా ఏర్పడడం లేదని, పిలకలుగా రావడంలేదని తమ ఆవేదనను వెలుబుచ్చినారు.

అసలు విషయంలోకి వెళితే మండల పరిధిలోని అనంతారం లో నారాయణ గూడెం పిఎసిఎస్ సహకార సంఘం పరిధిలోని అనంతారం గ్రామంలో సొసైటీ వద్ద రైతులు రోజుల తరబడి జాగారం చేస్తున్నారు. తిండి తిప్పలు మాని పడిగాపులు కాస్తున్నామని తెలిపినారు. యూరియా కోసం రైతుల కష్టాలు తీవ్రతరం అవుతున్నాయి. బస్తా యూరియా కోసం పెన్ పహాడ్ మండలం నారాయణ గూడెం సహకార సంఘం అనంతారం గ్రామంలో సొసైటీల వద్ద రైతులు రోజుల తరబడి జాగారం చేస్తున్నారు. తిండి తిప్పలు మాని పడిగాపులు కాస్తున్నారు. అయినా ఒక్క బస్తా యూరియా దొరకని పరిస్థితి నెలకొంది యూరియా కోసం తమ పాసు బుక్కు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను క్యూలైన్లో రైతులు తెల్లవారుజామునే ఉంచారు .మధ్యాహ్నం వరకు క్యూ లైన్ లో ఉన్నారు .శనివారం నాడు జిరాక్సులు సీరియల్ పెట్టిన వారికి మాత్రమే యూరియా ఇస్తాం అని సొసైటీ సిబ్బంది అనడంతో పలువురు రైతులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు .యూరియా కోసం రైతుకు ఒక టోకెన్ ఇచ్చి ఒక్క యూరియా బస్తా అందించారు. ఒక్క యూరియా బస్తా సరిపోదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాట్లు వేసేందుకు కూలీల కొరత నాటు వేశాక యూరియా కొరత సక్రమంగా అందని యూరియాతో అన్నదాత పడే అవస్థలు అధికారులకు కనిపించుటలేదని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం అధికారుల తీరుపై రైతులు మండిపడుతున్నారు. భారీ ఎత్తున రైతులు యూరియా కోసం రావడంతో యూరియా దొరకదని కొంతమంది అలజడి సృష్టిస్తుండగా ఎటువంటి అలజడి జరగకుండా పెన్ పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ రైతులతో మాట్లాడి ఎటువంటి అలజడి జరగకుండా కట్టడి చేసినారు..

## మహాసభను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి, సెప్టెంబర్ 11 మన సాక్షి :**

తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కల్లుగీత కార్మిక సంఘం 9 వ మండల మహాసభను కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామ్ మూర్తి గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో సభ నిర్వహిస్తున్నట్లు సమావేశానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు గౌడ్ ,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరు కృష్ణయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క గీత కార్మికుడు సైనికుని వలె వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు..

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి

**కేతేపల్లి సెప్టెంబర్ 11 మనసాక్షి.**



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణం ప్రారంభించి త్వరితంగా పూర్తి చేసుకోవాలని కేతేపల్లి ఎంపీడీవో బి శ్రీనివాసరావు సూచించారు. కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీఓ .మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు అధికారులు స్టేజి వైస్ గా ఫోటోస్ తీసి ఆన్లైన్లో లో అప్డేట్ చేస్తారని ప్రతి సోమవారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తున్నారు అని తెలిపారు. మండలం లో మొత్తం 469 ఇండ్లు మంజూరు అయ్యాయని , 347 మార్కౌట్ ఇవ్వడం జరిగిందని, బేసమెంట్ పూర్తి చేసుకున్న 196 మంది లబ్ధిదారులలో 112 మందికి బేసమెంట్ బిల్స్ వారి బ్యాంకు ఖాతా లో జమ అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారు వెంటనే ప్రారంభించాలని సూచించారు. బేసమెంట్ పూర్తి చేసిన వారు పంచాయతి కార్యదర్శి తో సంబంధం లేకుండా వారే స్వయంగా వారి ఫోన్ లో యాప్ ఇన్స్టాల్ చేసుకొని కూడా స్వయంగా ఫోటో తీసుకుని అప్లోడ్ చేయవచ్చు అని తెలిపారు . ఈ కార్యక్రమం లో పంచాయతి కార్యదర్శి సైదులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ఉపేందర్ కు సన్మానం



**పెన్ పహాడ్, సెప్టెంబర్ 11 మనసాక్షి:**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీపాది ఉపేందర్ ని ఘనంగా సన్మానించిన బిసి యువజన సంఘం మండల అధ్యక్షుడు దూబని మల్లేష్ యాదవ్. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీపాది ఉపేందర్ ని బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు దూబని మల్లేష్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం ప్రతిభకు దక్కిన గౌరవం అని విద్యార్థులకు వినూత్న శైలిలో బోధించడం ఆయన ప్రత్యేకత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి సాకేత్, విజయ్ కుమార్, వంశి, వీరబోయిన ప్రవీణ్, ఉప్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా ఇచ్చి పంటలు కాపాడండి

**అర్వపల్లి సెప్టెంబర్ 11 మన సాక్షి**



వర్షాకాలం సీజన్లో రైతులు సాగు చేస్తున్న, వరి పంట, పత్తి పంటలకు యూరియాని ఇచ్చి పంటల దిగుబడి కి సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి వజ్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో యూరియా గురించి ఆందోళనచేస్తున్న రైతులతో కలిసి మాట్లాడారు. యూరియా సరఫరాపై సూర్యాపేట జనగామ ప్రధాన రహదారిపైజ్ రాస్తారోకోనిర్వహించి నా ప్రజలతో కలిసి అధికారులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడం లేదని అన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు యూరియాను సరఫరా చేస్తున్న కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు సరఫరా చేయడం లేదని అన్నారు. ఇక్కడ ప్రతిపక్ష పార్టీ ఉన్నందున రైతులకు ఇబ్బందులు వస్తున్నట్లు ఆరోపించారు. రెండు మూడు రోజులలో రైతులకు సరిపడా యూరియాను అందించకపోతే జిల్లా కేంద్రాన్ని ముట్టడిస్తామనిఅన్నారు. ఈ సమాచారం సిపిఎం నాయకులు, అఖిలపక్ష నాయకులు, రైతు సంఘం నాయకులు, పాల్గొన్నారు,,

## దేవరకొండలో జనహిత మార్నింగ్ వాక్

**దేవరకొండ, సెప్టెంబర్ 11 మనసాక్షి :**



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం తక్షణ పరిష్కారాలను చూపడమే లక్ష్యంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జనహిత మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి వివిధ కాలనీలలో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలు చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు చేరవేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని ఆయన అన్నారు. ప్రజల సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తామని పేదవారి కంచంలో సన్నబియ్యం కడుపునిండా అన్నం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకొండ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయడానికి దృఢ సంకల్పంతో ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రజల రక్షణ బాధ్యతకు కట్టుబడి ఎల్ఐసి సంస్థ పని చేస్తుంది

**అర్వపల్లి సెప్టెంబర్ 11 మన సాక్షి**



భారతదేశంలో ఉన్న జీవిత బీమా సంస్థ దేశ ప్రజల రక్షణకు బాధ్యతగా పనిచేస్తుందని సూర్యాపేట జిల్లా బ్రాంచ్ మేనేజర్ హనుమంతరావు అన్నారు. ఎల్ఐసి సంస్థ ప్రారంభమై 69 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పేద మధ్యతరగతి ప్రజలకు మరిన్ని లాభదాయకమైన పాలసీలను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. దేశం క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పుడు కూడా ఎల్ఐసి సంస్థ ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజలకు రక్షణ కల్పించిందని అన్నారు. భారతదేశంలో మొత్తం కూడా ప్రజారక్షణకు కట్టుబడిన సంస్థ జీవిత బీమా సంస్థ మాత్రమే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రైతులకు వారి రక్షణకు లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వర్తించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఎల్ఐసి తీసుకున్న ప్రజలను పరిగణలోకి తీసుకొని, భీమ గ్రామంగా ఎంపిక చేసి ఎల్ఐసి సంస్థ ద్వారా ఆ గ్రామ అభివృద్ధికి అనేక రకాలుగా పనులు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న జీవిత బీమా ఏజెంట్లను కార్యాలయం తరఫున ఘనంగా సన్మానించారు, సూర్యాపేట జిల్లా ఎల్ఐసి కార్యాలయంలో లియాఫీ సంఘం ద్వారా 69 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎల్ఐసి వారోత్సవాలలో 25 సంవత్సరాలు దిగ్విజయంగా ప్రజలకు అందుబాటులో ఉన్న ఎల్ఐసి ఏజెంట్లకు సంస్థ ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. కరోనా సమయంలో గాని కొన్ని రాష్ట్రాల్లో వచ్చిన సునామి సమయంలో గానీ కొన్ని ప్రాంతాలలో వస్తున్న భూకంపాల ప్రమాదంలో గాని ఎక్కడ కూడా భారతీయ జీవిత బీమా సంస్థ వెనుకడుగు వేయకుండా ప్రజలకు రక్షణగా ఉంటుందని అందుకే ప్రజలకు ధీమా ఎల్ఐసి భీమా పాలసీలు కొనసాగుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీరాముల ,హనుమంతరావు, ఏబీఎం అసిస్టెంట్ మేనేజర్ వినోద్ కుమార్, ఎల్ఐసి డెవలప్మెంట్ఆఫీసర్, ఎంబి వెంకటేశ్వరరావు, 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ ఏజెంట్లు, సాయిని ఉప్పలయ్య ముదిరాజ్, మండలి సుధాకర్, కడారి సోమయ్య, తోపాటు, మంత్రి రాము ముదిరాజ్, పురండ్ల శ్రీనివాస్, సురేందర్ నాయక్, లకు సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్రాంచ్ అధికారులతో పాటు సూర్యాపేట జిల్లా లియాఫీ నాయకులు పాల్గొన్నారు

## పూర్తిస్థాయిలో రెవెన్యూ సేవలు

**అర్వపల్లి, సెప్టెంబర్ 11, మన సాక్షి**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో గ్రామాలలో పూర్తిస్థాయిగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని మండల తాసిల్దార్ భాషాపగా శ్రీకాంత్ అన్నారు.

గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకొచ్చిన, భూభారతి పూర్తిస్థాయిలో అమలు కావాలంటే గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారులు పనిచేయాలని అన్నారు. అర్వపల్లి మండలంలో ఇప్పటివరకు ఏడు క్లస్టర్లకు అధికారులు చార్జీ తీసుకొని బాధితులు పంచుకున్నారని అన్నారు. త్వరలోనే సాదా బైనామా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తామని అన్నారు. గ్రామస్థాయిలో ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా మార్గదర్శకంగా పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు రామారాజు జలంధర్ రావు, పాటి వెంకట్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, రెవిన్యూ సిబ్బంది, మల్లేశ్వరి, సరిత, కడారి రాములమ్మ యాదవ్, అబ్రహం, నగేష్, శ్రీకాంత్, సందీప్, పాల్గొన్నారు

## అత్యాచారం చేసిన నిందితుని 21 ఏళ్ల జైలు జరిమాన: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ సెప్టెంబర్ 11, మనసాక్షి.**



కట్టంగూర్ మండలం దూగినవెల్లి గ్రామానికి చెందిన జడిగిల హరీష్ ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా అనుభవించించి మోసం చేసిన ఘటనలో బాధితురాలు తేది జూలై 23, 2018న న ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితులపై కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయగా గురువారం పర్సనల్ జడ్జి కం ఎస్సీ ఎస్టీ కోర్టు ఫోక్సో యాక్ట్ కింద నిందితునికి దోషిగా నిర్ధారించీ 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష .25, వేల జరిమానా విధించినట్లు ఎస్పీ శరత్చంద్ర పవర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .420 ఐపిసి ప్రకారం1 సంవత్సరం జైలు 5000 రూపాయల జరిమానా మొత్తం కలిపి 21 సంవత్సరాల జైలు 30 వేల రూపాయల జరిమాన బాధితురాలికి రూ.5 లక్షల రూపాయల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలువడించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంగా పోక్సో యాక్ట్ ప్రకారం 17 కేసులలో 18 మంది నిందితులకు గౌరవ న్యాయస్థానం జైలు శిక్ష జరిమాన విధించడం జరిగిందని ఎవరైనా మైనర్ బాలికలపై ఆత్యాచారాలకు పాల్పడితే ఎప్పటికైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్యదారలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐలు క్యాస్ట్రో రెడ్డి, యస్.ఐ రంజిత్ కుమార్, అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరించిన కె.శివరాం రెడ్డి, నల్గొండ డిఎస్పి శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి, కట్టంగూర్ యస్.ఐ రవీందర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, రువ్వా నాగరాజు, లైజన్ అధికారులు,లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన,.నరేందర్,మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## 13న కుక్కల దత్తత కార్యక్రమం

### అదనపు కలెక్టర్, నారాయణ అమిత్

**నల్లగొండ సెప్టెంబర్ 11 మన సాక్షి.**



ఇటీవల కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృష్ట్యా అవగాహనతో పాటు, వ్యాక్సినేషన్, కుక్కల పట్ల ప్రేమ, దయ చూపించే వారికి నల్గొండ జిల్లాలో ఈనెల 13న కుక్కల దత్తత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న సంఘటనలుపెరిగిపోతున్నాయని, అయితే దీనికి ఒక శాస్త్రీయ పరిష్కారం లో భాగంగా నల్గొండ జిల్లా యంత్రాంగం వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ,కుక్కల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించడం, కుక్కలు కరవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,ఒకవేళ కుక్క కరిస్తే వాక్సినేషన్ తీసుకోవడం, రేబిస్ వ్యాధి సోకాకుండా చూసుకోవడం , వంటి జాగ్రత్తలను ఒకవైపు తెలియజేస్తూనే కుక్కల పట్ల దయ,కరుణ చూపే విధంగా ఎవరైనా కుక్కల ప్రేమికులు ఉన్నట్లయితే వారికి వీధి కుక్కలను దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 13 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ సమీపంలో ఉన్న రామగిరి మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు హాజరయ్యారు.

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

**దేవరకొండ సెప్టెంబర్ 11 మనసాక్షి :**




నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన భారీ దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అంతర్రాష్ట్ర దొంగ పిట్ట గంగాధరను పోలీసులు అరెస్టు చేశారు. ఇతడి నుంచి రూ. 2.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ మౌనిక మీడియాకు తెలిపారు.దేవరకొండలోని హనుమాన్ నగర్లో ఏప్రిల్ నెలలో కట్ల రమేష్ అనే వైద్యుడి ఇంట్లో ఈ దొంగతనం జరిగింది. ఆ సమయంలో ఇంటి యజమానులు బయటకి వెళ్లడంతో దొంగ తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఉన్న రూ. 6 లక్షల నగదు, 2.2 తులాల బంగారాన్ని అపహరించాడు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అరెస్టు అయిన పిట్ట గంగాధరది అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం. ఇతడు ప్రధానంగా తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తాడు. జూదం, పేకాట, క్రికెట్ బెట్టింగ్లకు బానిసై ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతడిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సుమారు 100కి పైగా దొంగతనం కేసులు ఉన్నట్లు ఏఎస్పీ మౌనిక వెల్లడించారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలించారు. ఈ దొంగతనం చేసింది పిట్ట గంగాధర అని గుర్తించి, అతడిని అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. అతని నుంచి పోలీసులు రూ. 2.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సమర్థవంతంగా పరిష్కరించిన పోలీసు బృందాన్ని ఏఎస్పీ మౌనిక అభినందించారు. ఈ కేసు దర్యాప్తులో దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి, ఎస్సై నారాయణరెడ్డి, ఎస్సై మౌనిక, రైటర్ చందపాషా, కానిస్టేబుల్ అంజి, కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ వెంకన్న, మహిళా కానిస్టేబుల్ షేక్ ఇమ్రాన, హోమ్ గార్డ్ సింహాద్రి పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**సూర్యాపేట సెప్టెంబర్ 11 మనసాక్షి**



దేశంలో కమ్యూనిస్టు పార్టీల మధ్య ఐక్యత లోపించడంతో భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తూ మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను గురువారం స్థానిక కామ్రేడ్ ధర్మబిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం 4వేల మంది బలిదానాలతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా మతోన్మాద బిజెపి ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసమే సిపిఐ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా 500 సంస్థానాలను విలీనం చేయడంతో పాటు పదిలక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ఎందుకు సంకోచిస్తుందో సమాధానం చెప్పాలని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ సహకారంతో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా హైదరాబాదులో కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. నిజం రాజులు ప్రతిదానికి పన్నులు వేస్తే నేడు ప్రభుత్వం ఒకే దేశం ఒకే ప్రజ ఒకే పన్ను పేరుతో జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తుందన్నారు. జీఎస్టీ స్లాబులను తగ్గించి ఏదో గొప్పగా జీఎస్టీ తగ్గించామని ఓట్ల కోసం ప్రచారం చేసుకుంటుందన్నారు. తెలంగాణలో రైతులు యూరియా కోసం అవసర పడుతున్నారని దీనికి కారణం బిజెపి ప్రభుత్వమే అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా నాయకులు చామల అశోక్ తల్లిదండ్రులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు చామల లచ్చయ్య(%జ ా%) విజయలక్ష్మి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్య చేతులమీదుగా సిపిఐ జెండాను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో... పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్లంల యాదగిరి, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ఖమ్మం పార్టీ అంతయ్య, సీనియర్ పాతికేయులు దేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్, సిపిఎం జిల్లా నాయకులు బుర్రి శ్రీరాములు, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పార్టీ రాము, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జి రాజారాం ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, ధరావత్ శివరాం, ప్రముఖ న్యాయవాదులు తలమల హస్సేన్, పెంద్ర కృష్ణ, గాలి కృష్ణ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, పొదిలి వెంకటమ్మ, చామల దమయంతి, వాడపల్లి వెంకన్న, ఐతరాజు లింగయ్య రిక్షా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.52 లక్షల విలువైన గంజాయి దగ్ధం

## జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, సెప్టెంబర్ 11 ,మన సాక్షి.**



మాదక ద్రవ్యాల నిర్ములనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడం తో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో 18 కేసులలో 207.056 కేజీల గంజాయి 118 గంజాయి చెట్లు 173 మత్తు టాబ్లెట్స్ సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మానుషంగా జనావసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు నేడు జిల్లా యస్.పి, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది.ఈ సందర్భంగా యస్.పి గారూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు అక్రమ గంజాయి సరఫరా చేయు వారి పైన ప్రత్యేక నిఘా పెడుతూ పట్టుబడి చేయడం జరిగింది . జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటున్నమని మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు నిర్వహిస్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జైలు పాలు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి. జిల్లాలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అని,జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుంది అని అన్నారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712670266 కి సమాచారం తెలపాలని కోరారు.

# ఐయంఎ నూతన కార్యవర్గం ఎన్నిక

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 11 మనసాక్షి :-**

నారాయపేట జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గురువారం నిర్వహించిన ఐయంఎ సమావేశంలో ఏక గ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా డాక్టర్ వై మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిత్య గౌడ్, కోశాధికారి డాక్టర్ గీత విశ్వనాథ్ ఉపాధ్యక్షునిగా డాక్టర్ కార్తీక్ గందె, సహ కార్యదర్శి డాక్టర్ అక్షిత ఎంపికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతు తమపై నమ్మకంఉంచి ఏకగ్రీవంగా తమను ఎన్నుకున్నందుకు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వన మహోత్సవం ను విజయవంతం చేయాలి: ఎంపీడీవో యం.యర్రయ్య



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 మన సాక్షి:**

వన మహోత్సవం కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని బుద్దారం-రాయగూడెం రహదారి వెంట వన మహత్సోవంలో భాగంగా నాటుతున్న మొక్కలను పరిశీలించారు. అనంతరం కొంగర, కట్టుకాచారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. లబ్దిదారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...ఇందిరమ్మ ఇళ్ల ను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం ను నెరవేర్చేందుకు లబ్దిదారులు వేగవంతంగా చేపట్టాలని అన్నారు. గ్రామాలలో రహదారి కి ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్క కు కంచెను ఏర్పాటు చేయాలని సూచించారు. వాటి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పారిశుద్ధ్యం పనులు యుద్ధప్రాతిపధిక ను చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టీఏ. గోపి తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్స్ పెంపు కోసం ప్రభుత్వంతో తేల్చుకుంటాం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 మన సాక్షి:**

పెన్షన్స్ పెంపు సాధన కోసం ప్రభుత్వం తో తాడో పేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ తోళ్ల సురేష్ హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి ని విజయంతం చేయాలని కోరుతూ... మండల కేంద్రంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు....సీఎం రేవంత్రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేనిఫోస్టోలో అమలు చేసిన విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. పెన్షన్స్ పెంచుతామని చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చి 21 నెలలు గడస్తున్న రేవంత్రెడ్డి పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ నెల 15 న స్థానిక తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ల వెంకన్న, రాయబారపు గురవయ్య, శ్రీను, రామదాసు, గుండెపొంగు శ్రీకాంత్, కుక్కల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుమారుడికి డాక్టరేట్

**వేములపల్లి సెప్టెంబర్ 11 మన సాక్షి**



కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నినాదాన్ని పట్టుకొని వేములపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ నిరుపేద ఆటో డ్రైవర్ కుమారుడు షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టర్ పట్టా సాధించడం చాలా గర్వకారణం అని అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గురువారం డాక్టరేట్ పొందిన సందర్భంగా షేక్ జావీద్ విలేకరులతో మాట్లాడుతూ, నా చిన్ననాటి నుండి మా నాన్న మా కుటుంబం కోసం ఎంతో కష్టపడి ఆటో నడుపుతూ మా కుటుంబ సభ్యులందరినీ పోషించాడు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నేను మా నాన్న కష్టం వృధా కాకూడదని ఎంతో కష్టపడి చదువుకొని జీవితంలో ఏదో ఒకటి సాధించాలని కృషి పట్టుదలతో, ఎన్ని కష్టాలను వచ్చినా అట్టి కష్టాలను అధిగమించుకుంటూ పట్టుదలతో ముందుకు సాగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఓరియంటల్ తెలుగు విభాగం నుండి పీ.హెచ్. డి పట్టా పొందడం జరిగింది. అంతేకాకుండా తెలుగులో ముస్లింవాద సాహిత్యము, సామాజిక వాస్తవికత అనే అంశంపై మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పర్యవేక్షణలో, తన పరిశోధన పూర్తి చేశారు. ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చి ఉన్నత విద్యా శిఖరాన్ని అవరోధించడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలిచారని తన సహచర బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం, పాలమూరు విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ చెవ్వ వెంకట్ రెడ్డి, ఎన్. బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ, వేములపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, వేములపల్లి గ్రామం మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ పలువురు గ్రామ ప్రజలు ఆయనను కొనియాడారు.

# ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతోనే సమాజ భవిష్యత్తు: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి 11 సెప్టెంబర్ మన సాక్షి**




విద్యార్థుల ఆవిష్కరణ శక్తి, ఉపాధ్యాయుల మార్గదర్శ కత్వంతోనే సమాజ భవిష్యత్తు నిర్మితమవుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ లోని ఎస్ఎన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ చల్ల నరసింహ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీసీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, శేరిలింగంపల్లి మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటయ్య, బీ స్మాట్ స్టేట్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జనరల్ సెక్రెటరీ భరత్ కుమార్, ట్రెజరర్ మీనందర్ రావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ భీష్మారెడ్డి, స్టేట్ మెంబర్ అస్లాం, సీనియర్ కరస్పాండెంట్స్ వాసుదేవ్ రావు, కిరణ్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సెంట్ జెవియర్ రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్ శంకర్, బీ- స్మాట్ ఆర్గనైజర్స్ ప్రెసిడెంట్ నిజాం అలీ ఖాన్, జనరల్ సెక్రటరీ వెంకట్, ట్రెజరర్ హిమబిందు, అడ్వైజర్ ఆచార్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రావు, జాయింట్ సెక్రటరీ జేసుదాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అఖిల్, స్కూల్ కరస్పాండెంట్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో ఇసుక మేటలను తొలగించాలి

**భీంగల్, సెప్టెంబర్ 11, మన సాక్షి**



అధిక వర్షపాతం మూలంగా ఇసుక మేటలు వేసిన భూములలో ఉపాధి హామీ పథకంలో కూలీలతో తొలగింపచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండలంలో చేపట్టాల్సిన పనుల గురించి మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.మండలంలో 124 మంది రైతుల భూముల్లో సుమారు 85 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని వ్యవసాయ అధికారుల నివేదిక ఇచ్చారన్నారు. ఉపాధి హామీ పథకంలో వెంటనే అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది ఉమ్మడి సర్వే చేసి వాస్తవ స్థితిగతులను నివేదిక ఇవ్వాలన్నారు. రైతుల నుంచి అంగీకారం తీసుకొని పనులు ప్రారంభించాలని, వ్యవసాయ శాఖ సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీవో నర్సయ్య, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ పూర్ణచంద్, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

## స్తంభించిన ట్రాఫిక్

**గుర్రంపోడు, సెప్టెంబర్ 11, మన సాక్షి:**



జిల్లాలో రైతాంగం యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు ఎరువుల దుకాణాల వద్ద రాత్రింబగళ్లు క్యూ కడుతున్నారు. యూరియా సరఫరా తక్కువగా రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం తెల్లవారుజామున గుర్రంపోడు రైతుసేవా కేంద్రం ఎదుట పెద్ద సంఖ్యలో రైతులు చేరుకున్నారు. నిర్వాహకులు స్టాక్ లేదని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు నల్లగొండ - దేవరకొండ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. దీంతో గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి. చివరికి పోలీసులు సముదాయించడంతో రైతులు ధర్నా విరమించారు. మండలానికి కావాల్సిన యూరియా రాకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు జోరుగా పడుతున్నా ఎరువు దొరకక సాగు పనులు వాయిదా పడుతున్నాయి. గత ఇరువై రోజులుగా యూరియా దొరుకుతుందనే నమ్మకంతో రైతు కేంద్రాల వద్ద రోజూ క్యూ కడుతున్నా రైతుల గోడు తీరడం లేదు. కాంగ్రెస్ పాలనలో మాత్రం యూరియా కోసం నడిరోడ్డుపై బైఠాయించాల్సి వస్తోంది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరి నాట్లు వేసి నెల రోజులు గడిచిపోయింది. పత్తి, మక్క, తదితర పంటలకు యూరియా వేసే సమయం ఆసన్నమైంది. అయినా సరఫరా జరగకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అధికారులు మూడు రోజుల్లో వస్తుందని చెబుతున్నారు. కానీ ఎప్పటిలాగే మాటలు మాత్రమే మిగులుతున్నాయి. ఉదయం నుంచి రాత్రివరకు పేగులు మాడ్చుకొని కాపలా కాస్తున్నా యూరియా మాత్రం అందడం లేదు అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో రైతు ఒక బస్తా కోసం రెండు వారాలుగా తిరుగుతున్నా యూరియా దొరకట్లేదు. తెల్లవారుజామున 5 గంటలకే బారులు తీరినా, కొద్ది మందికే ఇస్తున్నారు. మిగిలిన వారు నిరాశగా వెనుదిరుగుతున్నారు, అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే యూరియా కొరత తీర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రూ.19 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**శేరిలింగంపల్లి 11సెప్టెంబర్ మన సాక్షి**



శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడు తున్నట్లు హాపీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. చంద్రనాయక్ తండా ,కాకతీయ హిల్స్, అయ్యప్ప సొసైటీ కాలనీలలో రూ. 9 కోట్ల 60 లక్షల 10 వేలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణ హనులకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ హజగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు.అనంతరం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు మరియు హఫీజ్పేట్ ఫ్లైఓవర్ నుండి జలమండలి హరిజర్వాయర్ వరకు, జనప్రియ నగర్ హకాలనీలలో రూ. 9 కోట్ల 67 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, బీటీ రోడ్ల నిర్మాణం పనులకు ,ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ హపూజిత జగదీశ్వర్ గౌడ్‌హాకలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని హఎమ్మెల్యే గాంధీ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# వరద నష్టం పై అధికారులతో కలెక్టర్ సమీక్ష

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 11 మనసాక్షి :-**



నిరంతరం కురుస్తున్న వర్షాలకు జిల్లాలో రోడ్లు, భవనాలు, కల్వర్టు స్కూల్ భవనలు, వసతి గృహాలు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు ఏమైనా నష్టం కలిగితే తాత్కాలిక మరమతులకు సంబందించిన ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. వరద నష్టం పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం సాయంత్రం తన ఛాంబర్ లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులతో ఎఫ్ డీ ఆర్( ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్) పై సమీక్ష జరిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు తెగిన కుంటలు, చెరువులు, రోడ్ల మరమ్మతులకు సంబంధించి శాఖల వారీగా ఆయా మండలాల ఈఈ, డీ ఈ లు, ఏఈ లు తయారుచేసిన ప్రతిపాదనలు, నివేదికలు, అవసరమైన నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల ప్రకారం అధికారులు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, పి ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకట రమణ, నీటిపారుదల శాఖ ఈ.ఈ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ ఏఈ మహేష్, డి ఈ, ఏ ఈ లు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షను మళ్ళీ నిర్వహించాలి





**నాచారం, సెప్టెంబర్11,మన సాక్షి:**

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష నిర్వహణలో విఫలమైందన నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ నేతలు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ వద్ద బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిరుద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు.

నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్వి నేతలను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడి నుండి తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడడం వల్ల నీ నిర్లక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్ష నిర్వహణలో పేపర్ మూల్యాంకనంలో లోపాలు ఉన్నాయని కోర్టుకు వెళ్తే ధర్మాసనం ఇచ్చినటువంటి తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు.గ్రూప్ -1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీజీపీఎస్సీ చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియడల పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బిఆర్ఎస్వి పోరాటం ఆపదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు, దశరథ్, జంగయ్య, కడారి స్వామి, నాగారం ప్రశాంత్, బొల్లు నాగరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్ రావు, రాకేష్, సాయి గౌడ్, సంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బావిలోకి కాలుజారి పడి వ్యక్తి మృతి

**ధర్మారం,సెప్టెంబర్,11:మన సాక్షి,**

ధర్మారం మండలంలోని పేరుకపల్లి గ్రామానికి చెందిన గుండేటి మల్లేశం, 43 సం, అను వ్యక్తి గడ్డి కోయడానికి వెళ్ళినాడు, అతను ఎంత సేపటికి రాక పోయే సరికి అతని భార్య అయినా లత ,అతనికోసం వెతుకుతు, వారి గ్రామానికి చెందిన బత్తుల రాజమల్లవ్వ, పొలం దగ్గర చూడగా అట్టి వ్యవసాయం భూమిలో బావి ఒడ్డున గడ్డి కోస్తూ ప్రమాదవశాత్తు జారీ పడి ఈత రాకపోవడం వలన నీటిలో మునిగి చనిపోయినాడు. అని మల్లేశం భార్య అయిన లత ఇచ్చిన దరఖాసు మేరకు కేసు నమోదు చేయనైనది. మృతునికి ఒక కొడుకు , కూతురు సంతానం కలరు అని ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు,

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కామారెడ్డి, సెప్టెంబర్ 11,మన సాక్షి:**



జిల్లాలో 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, కావున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. జిల్లాలో నేటి నుండి 5 రోజుల వరకు , భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ,సమాచారం అందించిందని వాతావరణం శాఖ సూచనల మేరకు . ఇప్పటికే జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే , గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి . ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచి పోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర ,అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా ,ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని, జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ,అత్య వసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని .ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ,కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468- 220069కు సమాచారం అందించి .జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

## అంబేద్కర్ విగ్రహం తొలగింపు

### ప్రజా సంఘాల ఆందోళన.. అరెస్ట్



**కరీంనగర్ సెప్టెంబర్ 11, మనసాక్షి :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కిసాన్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం తొలగింపుపై దళిత, ప్రజా సంఘాలు బగ్గుమాన్నాయి. గురువారం తొలగించిన అంబేద్కర్ విగ్రహం ప్రదేశం వద్ద ప్రజా సంఘాల నాయకులు చేరుకుని ఆందోళన చేపట్టారు. దింతో పోలీసు బలగాలు భారీగా చేరుకుని ఆందోళనకారుల్ని అరెస్టు చేసి కరీంనగర్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా అరెస్టు అయిన నాయకులు నక్క ప్రమోద్, కంసాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. అంబేద్కర్ అంటే గిట్టని ఓ వ్యక్తి కరీంనగర్ స్మార్ట్ సిటీ రోడ్డును ఆనుకుని ఉందనే కారణంతో హై కోర్టు నుంచి ఆర్డర్ తీసుకువచ్చి అధికారులను అడ్డం పెట్టుకుని అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడాన్ని వారు తీవ్రంగా ఖండిచారు. కనీసం కమిటీ సభ్యులకు అయిన నోటీసులు, సమాచారం ఇవ్వకుండా విగ్రహాన్ని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. దీనికి స్థానిక మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లురి లక్ష్మణ్ లు బాధ్యత వహించి సమాధానం చెప్పాలన్నారు. వెంటనే అధికారులు స్పందించి తొలగించిన విగ్రగాన్ని పునః నిర్మాణం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరెట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.


## తెలంగాణ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

**గోదావరిఖని సెప్టెంబర్ 11 మన సాక్షి:**



తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ నగర కార్యదర్శి కే.కనక రాజ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మెయిన్ చౌరస్తా లో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సభను సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్ ఏ ఐ టి యు సి కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ లు పూల మాలలు వేసి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ,మఖ్దూం మోహియొద్దీన్ లు ఇచ్చిన సాయుధ పోరాట పిలుపునందుకొని నిజాం సేనలతో దొరలు భూస్వాములతో వీరోచితంగా పోరాడి 4500 మంది కమ్యూనిస్టులు అమరులైనారని తెలిపారు. తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, షేక్ బందగి లాంటి ఎందరో వీరుల రక్తంతో తెలంగాణ గడ్డ ఎరుపెక్కిందని అన్నారు. చారిత్రక పోరాటాన్ని బిజెపి హైజాక్ చేయాలని చూస్తున్నదని కమ్యూనిస్టులు రజాకా ర్లతో చెలిమి చేశారని అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, సూర్య జిల్లా సమితి సభ్యులు, శంకర్, టి.రమేష్ కుమార్, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఎం ఏ గౌస్, కనకరాజు, రాజయ్య,వై. లెనిన్, నవీన్, మల్లేష్ , టి ఆర్ సుందర్ రాజ్, భాస్కర్,సుధీర్ , అబ్దుల్ కరీం, రాజయ్య, కే.జగన్, నవీన్, కుమారస్వామి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 11,మన సాక్షి**

కల్వకుర్తి మండలంలోని లింగసానిపల్లి గ్రామనికి చెందిన సంపంగి అంజనమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.

ఈ విషయాన్ని లింగసానిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %ఁ% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరశరాములు,గ్రామ కమిటీ అధ్యక్షుడు అజయ్,కొండల్,లింగారెడ్డి, శంకర్,రమేష్,బీరప్ప,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల కరపత్రం విడుదల

**శంషాబాద్ : సెప్టెంబరు 11, మన సాక్షి:**



ఈనెల 26వ తేదీన కందుకూరులో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జరగనున్నాయి. మహా సభల సందర్భాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు గురువారం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా మహాసభల కరపత్రాన్ని విడుదల చేయించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రం విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అలమనేటి గోపాల్, ఇలిటం బుచ్చన్న , ఉపాధ్యక్షులు ఇలిటం ప్రభాకర్, మాజీ అధ్యక్షులు కలాల్ సుదర్శన్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శి ఆర్ . జ్ఞానేశ్వర్, సహాయ కార్యదర్శులు పి. యాదగిరి, మద్దూరు శ్రీనివాస్, సతీష్ బాబు, ఎం. శ్రీనివాస్, పి. విక్రమ్ కుమార్, విజయ్, సుధీర్ కుమార్, అనిల్ కూమార్, పి . శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ జి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన పరిహారం అందే వరకు పోరాటం

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 11 మనసాక్షి :-**



నారాయణపేట - కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారము అందే వరకు పోరాటం కొనసాగుతుందని ఆ సంఘం జిల్లా నాయకులు కుంటిపాప ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర జరుగుతున్న రిలే దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. రిలే దీక్షలు ప్రారంభించి 59 రోజులు గడుస్తున్న ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరంకు 35 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందివ్వాలని ,ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి బలవంతపు భూసేకరణకు ప్రభుత్వం పూనుకుంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. మోసపూరితంగా, బలవంతంగా భూసేకరణకు ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా బేసిక్ ధర నిర్ణయించి 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలన్నారు.పరిహారం పై స్పష్టమైన ప్రకటన చేయకుండా ప్రాజెక్టు సంబంధించిన ఎలాంటి పనులు చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్షలలో భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు మచ్చేందర్, భూ నిర్వాసితుల పెరపల్ల గ్రామ నాయకులు నరసింహులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**గోదావరిఖని సెప్టెంబర్ 11 మన సాక్షి:**



ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ అన్నారు . జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగింపు పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయం లో గురువారం సమావేశం నిర్వహించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది అందరూ భాగస్వాములయ్యారని అభినందించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో చేపట్టిన కార్యక్రమాలతో భవిష్యత్తులో నగరంలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని అన్నారు. ఈ సంధర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడంలో కీల పాత్ర పోషించి మంచి పని తీరు కనబర్చిన నగర పాలక సంస్థ సిబ్బందికి జ్ఞాపికలను ప్రదానం చేశారు. జ్ఞాపికలను అందుకున్న వారిలో సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ , సానిటరీ జవాన్ యూసుఫ్ , జూనియర్ అసిస్టెంట్ సౌమ్య , వార్డు అధికారులు రామకృష్ణ , మంగ , వార్డ్ అసిస్టెంట్ మహేష్ , కంప్యూటర్ ఆపరేటర్ లింగయ్య , ఎ ఇ జమీల్ , వర్క్ ఇన్స్పెక్టర్ సి హెచ్ ఆంజనేయులు , ఎలెక్ట్రిసియన్ తిరుపతి , లైన్ మెన్ శ్రీనివాస్ , టి పి ఓ నవీన్ , టి పి బి ఓ అశోక్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ శమంతక మణి , ఆర్ పి రమా జ్యోతి , సిస్టమ్ మేనేజర్ సుధాకర్ ఉన్నారు . వంద రోజుల పాటు కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామికి శాలువా కప్పి సత్కరించి మెమెంటో బహుకరించారు.పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా అంతకుముందు వార్డు అధికారులతో కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ సమావేశం నిర్వహించారు. తమ పరిధిలో ఉన్న పశువులను గణించాలని అన్నారు. చెత్త సేకరించే వాహనాలకు రూట్ మ్యాప్ రూపొందించాలని అన్నారు. ప్రతి ఇంటిని అస్సెస్మెంట్ చేసి ఇంటి నెంబర్ కేటాయించాలని అన్నారు. ప్రజలకు మున్సిపల్ సేవలను అందుతున్న తీరును వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు

## నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలి

**నెలకొండపల్లి, సెప్టెంబర్ 11 మన సాక్షి:**



మండలంలోని అనాసాగరం, ముదిగొండ మండలంలోని పమ్మి గ్రామాల మధ్య ఉన్న మంగాపురం మేజర్‌హో కాలువ బ్రిడ్జి శిధిలావస్థకు చేరిన పట్టించుకోకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుందని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం గ్రామంలో రైతులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాసాగరం, పమ్మి గ్రామాల మధ్య కాలువపై నిర్మించిన బ్రిడ్జి ద్వారా అటు ముదిగొండ మండలం పమ్మి వైపు నుండి నేలకొండపల్లికి వచ్చే వారికి ఇటు నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి పమ్మి, కమలాపురం, బాణాపురం, వల్లభి ద్వారా కృష్ణాజిల్లాలో ప్రవేశించేందుకు, చిరుమర్రి, లక్ష్మీపురం, వెంకటగిరి క్రాస్ రోడ్ ద్వారా ఖమ్మం చేరుకునేందుకు రైతులు, ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. గత కొంతకాలంగా బ్రిడ్జి శిధిలావస్థకు చేరుకోవడంతో బ్రిడ్జిపై నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్న రైతులు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ రాకపోకలు కొనసాగిస్తున్నారన్నారు. రెండు గ్రామాల మధ్య సుమారు నాలుగు కిలోమీటర్లమేరా నిర్మించిన బీటీ రహదారి సైతం గుంతల మయంగా మారడంతో రైతులు, ప్రయాణికులు నిత్యం నరకం చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు, బొడ్డు మధు, పార్టీ శాఖ కార్యదర్శి నున్న మధుసూదన్ రావు, రైతులు గడిపూడి వెంకటేశ్వర్లు, బొడ్డు బాబురావు, రాయపాటి సత్యానందం, దోమల పుల్లారావు, బొడ్డు రాము, ముదిగొండ మండల నాయకులు ఎస్ కళ్యాణ్, కొండమీద రఘుపతి, పమ్మి శాఖ కార్యదర్శి ఎస్కె నాగులుమీరా, రాధారపు బాబు, కొండమీది నరేష్, రాయవరపు బుచ్చయ్య, రాయబారపు యేసు, చావా శ్రీనివాసరావు, సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరేందర్ గౌడ్‌కు బిజెపి నేతల శుభాకాంక్షలు

**నాచారం, సెప్టెంబర్11,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించబడిన తూళ్ల వీరేందర్ గౌడ్ ను నాచారం కు చెందిన పలువురు బీజేపీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, దయగౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి,, ప్రతాప్ రెడ్డి, ఆనంద్ గుప్తా యువ నాయకుడు బాలకృష్ణ ఓం ప్రకాష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రాష్ట్ర అభివృద్ధి

**కామారెడ్డి జిల్లా దోమకొండ. సెప్టెంబర్ 11, మన సాక్షి:**



రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి, ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ అనసూయ సీతక్క , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో ,కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు .

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ,వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తుందని, నిరుపేదల కోసం రేషన్ కార్డు దారులకు, సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.

ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తుందన్నారు. రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సహాయం రైతులకు అందిస్తుందన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేసిన దాఖలు లేవన్నారు. నిరుపేదల కోసం ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈనెల 15వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బిసి రిజర్వేషన్ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి,రామస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోగుల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పిహెచ్సి ఉద్యోగుల సస్పెండ్

**కొల్చారం, సెప్టెంబర్ 11,మన సాక్షి**



విధుల యందు బాధ్యతారహిత్యంతో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అనధికారికంగా కొల్చారం వైద్య సిబ్బంది విధులకు గైర్హాజరవుతున్నట్లు ఆకస్మిక సందర్శనలో గుర్తించిన కలెక్టర్.బాధ్యతారాహిత్యానికి కొల్చారం ఆరోగ్య కేంద్ర సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్. కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శనలో వైద్య సిబ్బందిపై వేటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ.కొల్చారం పిహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.విధులలో నిర్లక్ష్యం వహిస్తూ హాజరు పట్టికలో సంతకం చేసి విధులకు గైరాజర్ అయిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం చర్య తీసుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన సమయంలో, మెదక్ జిల్లా కుల్చారం పిహెచ్సికి చెందిన కింది ఉద్యోగులు ఎటువంటి సమాచారం లేకుండా, ముందస్తు అనుమతి లేకుండా హాజరు పట్టికలో కింద సంతకం చేసిన వ్యక్తి నుండి ఎటువంటి సెలవు మంజూరు లేకుండా అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గమనించినట్లు కలెక్టర్ తెలిపారు.విధులకు హాజరైనట్లు అటెండెన్స్ రిజిస్టర్లో ఉన్నప్పటికీ అనధికారికంగా వారు విధుల్లో అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక విచారణ నిర్వహించిన తర్వాత, ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీరామ్‌ను ఆయన ఆదేశించారు.

## దసరా లోపు హ్యాండ్లూమ్ ఎక్సలెన్స్ పనులు పూర్తిచేయాలి



**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 11 మనసాక్షి :-**

దసరా లోపు హ్యాండ్లూమ్ ఎక్సలెన్స్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సెంటర్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఎక్సెన్స్ సందర్శించి రివ్యూ చేయడం జరిగింది. బ్యాలెన్స్ పనులు తొందరగా కంప్లీట్ చేయవలసినదిగా ఆదే శించారు. ఇందులో టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ , రతన్ కుమార్ ఓ ఎస్ డి టెస్కో, హైదరాబాద్ మరియు శ్రీలత టెస్కో హైదరాబాద్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ డి. బాబు, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ మహబూబ్నగర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యూరియా బస్తాలపై అధిక ధర వసూలు
### గుర్రంపోడు మండలంలో ఏవో తనిఖీ

**గుర్రంపోడు, సెప్టెంబర్ 11,మన సాక్షి:**




గుర్రంపోడు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో మాధవ రెడ్డి గురువారం రోజున గుర్రంపోడు మండల కేంద్రంలో శ్రీ శరవణ ఫర్టిలైజర్ షాపు, శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్ షాపు, సాయిరాం ఏజెన్సీ లను తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియా బస్తాలకు సంబంధించిన బుక్కులు, రసీదులను పరిశీలించి, యూరియా కొనుగోలు చేసిన రైతులను సంప్రదించి విచారణ చేపట్టారు. ప్రభుత్వం యూరియా బస్తాకు సబ్సిడీగా రూ.266 అందిస్తుండగా, కొన్ని దుకాణాల్లో యూరియా బస్తాను రూ.300 వరకు అధిక ధరకు అమ్ముతున్నట్లు నిర్ధారించారు. దీంతో రైతులు అధిక ధర చెల్లించి మోసపోతున్నట్లు గుర్తించారు. అనంతరం ఏవో , శరవణ ఫర్టిలైజర్స్ యజమాని ఎర్ర శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి ఫర్టిలైజర్స్ యజమాని బొమ్ము ఆనంద్, సాయిరాం ఏజెన్సీ యజమాని చందా గోవిందరెడ్డి లపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చారు. పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు తెలిపారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మండల వ్యవసాయ శాఖ తరపున ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని ఏవో తెలిపారు.

## టిడబ్ల్యూజెఎఫ్ కర పత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**ఆమనగల్లు ప్రతినిధి,సెప్టెంబర్ 11 మనసాక్షి:**



టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహా సభలను విజయ వంతం చేయడానికి ఈనెల 26న మహేశ్వరం నియోజక వర్గానికి చెందిన కందుకూరు మండలంలోని శుభం గార్డెన్లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని గురువారము స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని ప్రతిరోజు పాత్రికేయలు ప్రచురించే వివిధ సమస్యలను ఎప్పటి కప్పుడు అధికారులను నేతలను మేల్కొల్పుతూ పరిష్కారం చేయడంలో వారి పాత్ర వెలకట్టలే మని పేర్కొన్నారు.పాత్రికేయల సమస్యలను పరిష్కరించడంలో నా వంతుగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తా మని ఎమ్మెల్యే కసిరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఆమనగల్లు బ్లాక్ సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుసు, సమన్వయ కమిటీ ఉపాధ్యక్షులు కాడిగే చంద్ర కుమార్,బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్, గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నరసింహ,ఉపాధ్యక్షులునాయకులు చప్పిడి తిరుపతి,టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మెన్ యాటా గీత నరసింహ, వైస్ చైర్మెన్ గూడూరు భాస్కర్ రెడ్డి,వెంకటరెడ్డి,అంబేద్కర్ రిస్ట్ జి.సుధాకర్,లు ఉన్నారు.

## డాక్టరేట్ అందుకొన్న యువ కవి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 11 మనసాక్షి**



ఓ యు డాక్టరేట్ అందుకొన్న యువ కవి తులసి రమణా చార్యులు. ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న యువ కవి, రచయిత, అక్షర కౌముదిన్ సంస్థ అధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులకి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ విభాగం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ విభాగం నుంచి తులసి వెంకట రమణా చార్యులు పి హెచ్ డి పరిశోధన పూర్తి చేసి ఓ యు డాక్టరేట్ అందుకొన్నారు. వీరి పరిశోధన అంశం మసన చెన్నప్ప రచనలు పరిశీలన పై డా చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసి మసన చెన్నప్ప రచనలు పరిశీలన అనే సిద్ధాంత గ్రంథం ను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయం అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి తులసి వెంకట రమణా చార్యులు పేరును పత్రిక ప్రకటన ద్వారా ఓ యు విభాగం వారు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన తులసి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ నా పరిశోధనకు స్ఫూర్తి దాతలుగా నిలిచి నా పరిశోధన పూర్తి కావడానికి మూలకారణమైన డీన్ డాక్టర్ రాజారత్నం కి, ప్రాచ్య భాషల విభాగం తెలుగుశాఖ పాఠ్యప్రాణాలిక సంఘం అధ్యక్షులు డాక్టర్ బి ప్రేమ్ కుమార్, పూర్వ డీన్ డాక్టర్ ఎ సిల్మానాయక్, డాక్టర్ చవ్వా వెంకట రెడ్డి, డాక్టర్ పి జగన్నాథ రావు లకి పి హెచ్ డి లో నా ప్రవేశం నుంచి నేటివరకు మార్గదర్శిగా నిలిచిన డాక్టర్ కె చంద్రశేఖర రావుకి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఒక సామాన్యమైన శ్రీ వైష్ణవ కుటుంబంలో పుట్టి, పెరిగి, తల్లిదండ్రుల ఆశీస్సులు, ఆచార్యులు, గురువుల ఆశీర్వాదం వల్లనే ఈ స్థాయికి చేరుకొన్నాననిఅన్నారు. పూర్వం నల్గొండ జిల్లా ప్రస్తుతం సూర్యాపేట జిల్లా మునగాల మండలం గుంపుల మాధవరం లో జన్మించి ఉన్నత విద్యకోసం నగరం చేరుకొని మల్కాజ్ గిరి లో స్థిరపడ్డాను నా సోదరుల, మిత్రుల సహాయ సహకారాలతో ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించి ఒక ఉన్నత స్థాయి కి చేరుకోవడానికి కారకులైన నా కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, మిత్రులకు అందరికీ నా హృదయ పూర్వక వినమ్ర నమస్సులు తెలుపుతున్నాను అని అన్నారు.

## ఎన్జిఓఎస్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు

**నాచారం, సెప్టెంబర్11,మన సాక్షి:**



ఉస్మానియా యూనివర్సిటీ లో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాస్వామ్య వాతావరణం లేదని,అణచివేత ధోరణి ఉన్నదని, ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల కాల రాస్తున్నట్లు ఎన్ జి ఓ ఎస్ స్టాఫ్ అసోసియేషన్ నుండి పోటీ చేస్తున్న అధ్యక్షుడు ఖదీర్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు అన్నారు. గురువారం వారు ర్యాలీగా వెళ్లి నామినేషన్స్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓయూ పదోన్నతులలో అక్రమాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు గెలిచిన వారు ఓయూ అధికారులకు తొత్తులుగా, భజన మండలి గా మారినట్లు ఆరోపించారు. ఉద్యోగులు మార్పు దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ఎన్నికలలో గెలిచిన వారి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చ లేక పోయారని అన్నారు. ఉద్యోగుల హక్కులు కాల రాస్తున్నారని, ఎంతమంది వీసీ లు వచ్చిన ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలో పోతుందన్నారు. సిపిఎస్ అమలకు నోచుకోలేదన్నారు. ఉద్యోగులకు రావలసిన న్యాయపరమైన హక్కులను కోల్పోతున్నారని అన్నారు. తమను బలపరిచి ఉద్యోగులు తమను గెలిపిస్తే ఉద్యోగుల ప్రమోషన్లలో ఎలాంటి అవినీతి జరగకుండా చూస్తామన్నారు. గత ఎన్నికల్లో గెలిచినవారు మూడు సంవత్సరాలుగా అధికారులకు తొత్తులుగా మారి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఉద్యోగులు ఇప్పటికైనా నాయకత్వ మార్పుని కోరుకొని తమ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఫ్యానల్ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు ఉపాధ్యక్షులు యాదగిరి, సుదీర్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్, ఆర్గనైజింగ్ సెకరెటరి ఎస్.మల్లేష్, సెకరేటరి జె.నరసింహ, సెకరేటరీలు గా యండి.వసీం అహ్మద్, ఎస్.సుధాకర్, ట్రెజరర్ గా ఆర్.నర్సింగ్ రావు లు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయులు

**దమ్మపేట,సెప్టెంబర్ 11, మనసాక్షి :-**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లోని ఉపాధ్యాయులు బి. వినోద్ కుమార్ ఎస్ ఏ మ్యాథ్స్ జడ్పిహెచ్ఎస్ పట్వారి గూడెం పాఠశాల నుండి అదేవిధంగా, జడ్పిహెచ్ఎస్ నాగుపల్లి పాఠశాల నుండి సిహెచ్. రాము ఎస్ అ సోషల్. వీరు దమ్మపేట మండలం నుండి ఆల్ ఇండియన్ సివిల్ సర్వీస్ టోర్నమెంట్ లో భాగంగా జిల్లా స్థాయిలో ఓపెన్ క్యాటగిరీలో సిహెచ్. రాము బ్యాడ్మింటన్ క్రీడాలో ఎంపిక కావడం జరిగింది. అలాగే 45 ప్లస్ ఏజ్ విభాగంలో బి.వినోద్ కుమార్ జిల్లా స్థాయిలో బ్యాడ్మింటన్ క్రీడలో మొదటి స్థానాలు సాధించడం జరిగింది. బ్యాడ్మింటన్ క్రీడా విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. 9/09/25 నుండి 10/9/25 తేదీలలో రాష్ట్రస్థాయిలో బ్యాడ్మింటన్ క్రీడా విభాగంలో ఆడి జిల్లా ప్రథమ స్థానం సాధించారు .వీరు ఇరువురు రాష్ట్రస్థాయిలో ఆడి అక్కడ కూడా మొదటి స్థానాలలో నిలవడం జరిగింది. తరువాత జాతీయస్థాయి బ్యాడ్మింటన్ క్రీడా విభాగంలో కూడా ఎంపిక కావడం విశేషం అలానే జెడ్పిహెచ్ఎస్ మల్కారం నుండి 45 ప్లస్ విభాగంలో రన్నింగ్ ద్వితీయ శ్రేణిలో నిలిచిన ఎం నాగచారి జాతీయ స్తాయి పోటీలకు ఎంపిక రావడం జరిగింది వీరికి దమ్మపేట టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ పక్షాన అభినందనలు తెలుపుతూ జాతీయస్థాయిలో దమ్మపేట మండల పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తారని ఆల్ ది బెస్ట్ తెలియజేస్తున్నారు.

## బీజేపీ నేతల శుభాకాంక్షలు

**నాచారం,సెప్టెంబర్11,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గా వరుసగా రెండో సారి నియమితులైన శిల్పా రెడ్డి ని నాచారం కు చెందిన పలువురు బీజేపీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, దయ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆనంద్ గుప్తా యువనాయకుడు బాలకృష్ణ ఓం ప్రకాష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ సర్వే తో తేటతెల్లం కానున్న అన్నపూర్ణ సొసైటీ వివాదం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 11 మనసాక్షి**



మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీ భూవివాదాలపై నిజానిజాలు వెలుగులోకి తేవాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేఅవుట్ ప్రకారం 8 ఎకరాలు మాత్రమే ఉండాల్సిన అన్నపూర్ణ సొసైటీ 10 ఎకరాలుగా ఎలా మారిందన్న దానిపై సభ్యులు సమాధానం చెప్పాల్సి ఉందని ప్రశ్నించారు. కొంతమంది కావాలని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, ప్లాట్లను రోడ్లుగా చూపిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కొన్ని వర్గాలు రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. నిజాయితీ ఉంటే ఆరోపణలు చేస్తున్న వారు అధికారులతో కలిసి సొసైటీని ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవాలను మీడియా, ప్రజల ముందుంచాలని సవాలు విసిరారు. అక్రమంగా ఆక్రమించి అమ్ముకున్న ప్లాట్లకు కొంతమంది నాయకుల మద్దతు ఉండడం విచారకరమని అన్నారు. అన్నపూర్ణ సొసైటీపై ఎలాంటి సందేహాలు లేకుండా నిజం వెలుగులోకి రావాలంటే కలెక్టర్, ఎమ్మెల్యే సహా సంబంధిత అధికారులు డిజిటల్ సర్వే చేయించాలనీ, సొసైటీని అపఖ్యాతిపాలు చేస్తున్న వారి అసలు రూపం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వెస్లీ సొసైటీ నుండి ఒక వ్యక్తి గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం అది న్యాయస్థానంలో కొనసాగుతుంది, అలాంటప్పుడు రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఒకవేళ రోడ్డే వేయదల్చుకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వ్యక్తిని కూర్చోబెట్టి, నష్టపరిహారం చెల్లించి, రోడ్డు వేసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్. నాయకులు, విజయ వినాయక ఆలయ మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, రామాంజనేయ నగర్ కాలనీ అధ్యక్షులు బొడిద రాజేష్, రెబ్బ వాసు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణి

**దమ్మపేట, సెప్టెంబర్ 11, మనసాక్షి :**



దమ్మపేట మండలం మలాకారం గ్రామపంచాయతీలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు వృద్ధులు తోట పోతమ్మ,తోట కాంతమ్మ అనే ఇద్దరికీ తినడానికి కూడా గడవక ఇబ్బంది పడుతున్న వారికి గౌతమ బుద్ధ సేవా సమితి వారు ఒక నెలరోజులకి సరిపడ నిత్యావసర సరుకులు కూరగాయలు బియ్యం 25 కేజీలు .మరియు అదే గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా అంకిత మల్లికార్జునరావు అనే నిరుపేదకి కూడా బియ్యం నిత్యావసర సరుకులు, పండ్లు, దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి చేతులమీదుగా పంచడం జరిగింది.పిలువగానే కార్యక్రమానికి హాజరైన దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి కి గౌతమ బుద్ధ సేవా సమితి తరుపున ప్రత్యేక ధాన్యవాదాలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో గౌతమ బుద్ధ సేవా సమితి యువత షేక్ అజీమ్,పాలడుగుల అబ్బులు, షేక్ జాన్ పాషా, రొయ్యల కుమార్, ఇడ్లీ రాజు, నల్లపు సుహాసిని,సహస్ర మోటార్స్ రెడ్డి ,సోమిరెడ్డి, బ్యాటరీ షాప్ జాని.జె సి బి సోము మండలపల్లి పలువురు పాల్గొన్నారు. ఈ విషయాన్ని గౌతమ బుద్ధ సేవా సమితి వారి దృష్టికి తెచ్చిన నల్లపు సుహాసిని కి గౌతమ బుద్ధ సేవా సమితి తరుపునా ధాన్యవాదాలు తెలియజేశారు

# సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి

మిర్యాలగూడలో జరిగిన వారోత్సవాల్లో తమ్మినేని



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11, మన సాక్షి:**

వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని బిజెపి మతం రంగు పూసి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు భూస్వాములు, పెత్తందారులు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సబ్బండ వర్గాలు కులమతాలకు అతీతంగా పోరాటం సాగించాలని చెప్పారు. నాడు పీడత ప్రజల కోసమే సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాట ఫలితంగా నేడు ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారని చెప్పారు. దేశ స్వతంత్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో బిజెపి పార్టీ లేదని, కానీ ఆ పోరాటాన్ని ముస్లిం హిందువుల మధ్య జరిగినట్లు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. ఆనాటి పోరాట చరిత్రను ప్రజలకు వివరించి చైతన్యపరిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఎర్రజెండనే భవిష్యత్తు ప్రత్యామ్యామని తెలిపారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలని ప్రజలందరూ సమానంగా హక్కులు పొందాలని ఎర్రజెండా పోరాడుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ ఎర్రజెండా వైపు చూస్తున్నాయని, భవిష్యత్తు ఎర్రజెండాకే ఉంటుందన్నారు. ప్రపంచ శాంతి కోసం ఎర్రజెండా పని చేస్తుందని అసమానతలు లేని సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఐదు సంవత్సరాలు పాటు సాగిన పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చారని 4500 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. నాటి సాయితో పోరాటం స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. అమరవీరుల వారసులుగా భవిష్యత్తు ఉద్యమాలు చేయాలన్నారు. ఈ నెల 17న నల్గొండలో వారోత్సవాల సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నల్గొండ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. గ్రామ సీనియర్ నాయకులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసం, బండ శ్రీశైలం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు నాయకులు కృష్ణయ్య, లతీఫ్, చంటి, గోపి, గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ




**దమ్మపేట, సెప్టెంబర్ 11, మనసాక్షి:-**

ఈరోజు నాగుపల్లి నుండి దమ్మపేట మండల కేంద్రం వరకు లంబాడీల భారీ ప్రదర్శన ర్యాలీ తెల్లం వెంకట్రావు సోయం బాపూరావు లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు,సుప్రీంకోర్టు లంబాడీలపై దాఖలైన కేసుకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించి ఈ సందర్భంగా లంబాడి నాయకులు మాట్లాడుతూ లంబాడీలు రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ ట్రైబల్ గా ఎస్టీలుగా గుర్తించబడ్డారని అన్నదమ్ములుగా ఉన్న గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ధికోసం ఏజెన్సీలో జీవో3, 5 వ షెడ్యూల్డ్ 1/70 ,పెస చట్టాలు పాలకులు అగ్రవర్ణాలు కాలరాస్తూ ఉంటే రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యేగా నియమకమైన తెల్లం వెంకటరావు రాజ్యాంగానికి వ్యతిరేకంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మాని లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు ఆదివారం ఈ నెల 14న కొత్తగూడెం లో జరిగే జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ , న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, దమ్మపేట మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, శ్రీను నాయక్ , వీరు నాయక్,మోహన్ నాయక్, కేశవ్ నాయక్, భాస్కర్ రావు నాయక్, ఈ .శ్రీనివాసరావు, పెంటి , సర్వేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపి మిథున్ రెడ్డి ని కలిసిన జయరామిరెడ్డి

**రామసముద్రం సెప్టెంబర్ 11 మనసాక్షి**



రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి ని హైదరాబాద్ లో ఆయన స్వగృహంలో గురువారం కలిశారు. వైసీపీ సీనియర్ నాయకులు జయరామిరెడ్డి, మినికి ఆంజి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మిథున్ రెడ్డి మండల వైసీపీ నాయకులు అందరూ ధైర్యంగా ఉండాలని చెప్పినట్లు జయరామి రెడ్డి తెలిపారు. ఎంపి ని కలిసిన అక్కుల రెడ్డి జయరామి రెడ్డి, మినికి ఆంజి రెడ్డి తదితరులు కలిశారు.

# ఎంపి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు




**కురబలకోట, సెప్టెంబర్ 11, మన సాక్షి :**

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండలంలోని అంగళ్లులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండగలా జరిపారు. రాష్ట్ర నాయకులు ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, ఎంపిపి ఎంజి భూదేవి, కన్వీనర్ మధుసూధన్ రెడ్డి, దేవరకొండ రెడ్డికుమారి, సర్పంచ్ ఆర్కే కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ముద్ర దామోదర్ రెడ్డి,వసంతరెడ్డి, ఫజరుల్లా, ఎం. ప్రభాకర్రెడ్డి, తిమ్మారెడ్డి, యాసానుల్లా. మొలక పద్మనాభరెడ్డి, నాగేంద్ర, శ్రీనివాసులు, బండపల్లె కృష్ణారెడ్డి, ఎర్రబల్లి ఈశ్వర్, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామసముద్రంలో ఎంపి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామసముద్రం, సెప్టెంబర్11మనసాక్షి**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో గురువారం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి 47 వ జన్మదిన వేడుకలను మండల వైసీపీ అధ్యక్షులు కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈసందర్భంగా భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు పంచారు. ఈకార్యక్రమంలో కేశవరెడ్డి, వైసీపీ స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న, ఎంపిపి కుసుమకుమారి సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్,వైసీపీ నియోజకవర్గం బిసి నాయకులు దొడ్డిపల్లె ఆనంద,పురాండ్లపల్లె ఈశ్వర్ రెడ్డి,కేసీపల్లె ఈశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి, సర్పంచ్ సుభాష్, రాధారెడ్డి, డాక్టర్ ప్రకాష్,బిసి నాయకులు తిమ్మయ్య, సిపి రమణ, చెంగప్ప,షంషీర్,ఎల్ఐసి శ్రీనివాసులు ,సిపిఐ నాగప్ప, పాలు విజయ్ బషీర్, జబీ, షమి,ఇమ్రాన్, కృష్ణప్ప, నారాయణస్వామి శివ, మాజీ మాల మహానాడు అధ్యక్షులు అంబరీష్, భాస్కర్, గొల్లపల్లె నాగరాజ, మెకానిక్ వెంకటేష్, మండల వైసీపీ జనరల్ సెక్రటరీ అంబరీష్,సి. సుబ్రహ్మణ్యం, బసప్ప, కేశవ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ బాస్కర్ కుటుంబానికి అండగా టివి 5 బృందం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11, మన సాక్షి:**

తమతో కలిసి మెలిసి పనిచేసిన వ్యక్తి విధి వక్రీకరించి, గుండెపోటుతో అకస్మాత్తుగా చనిపోవడం తో పెద్దదిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో వున్న ఆ కుటుంబానికి తామున్నామంటూ భరోసా కల్పించారు టివి 5 ఉమ్మడి నల్లగొండ జిల్లా రిపోర్టర్ల బృందం. ఇటీవల టీవీ5 మిర్యాలగూడ రిపోర్టర్ గా పనిచేస్తున్న దండ భాస్కర్ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించాడు. అతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. రిపోర్టర్ గా సంఘంలో మంచి పేరు తప్ప ఆర్థికంగా కూడబెట్టక పోవడంతో, అతని ఆకస్మిక మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. పరిస్థితి తెలుసుకున్న టీవీ5 ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా టీవీ5 రిపోర్టర్లు వారి శక్తి కొలది 1.40 లక్షల రూపాయలు పోగేసారు. గురువారం ఈదుల గూడా లోని భాస్కర్ ఇంటికి చేరుకొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి 1.40 లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ కుటుంబ సభ్యులు, ఉమ్మడి జిల్లా రిపోర్టర్లు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలకు సన్మానం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 11, మన సాక్షి :**




మిర్యాలగూడ పట్టణంలోని వాసవి నగర్లోని ఎస్ వి మోడల్ హై స్కూల్ లో బీటీ తండాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని బిక్కుమల్ల శ్రీలక్ష్మి ని గురుపూజ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా, పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్షి, బిక్కుమల్ల సుధాకర్ పాల్గొన్నారు.

# 14 వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

**శంకర్పల్లి: సెప్టెంబర్ 11: (మన సాక్షి):**



ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు శంకర్పల్లి మున్సిపాల్టీ, మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ చేవెళ్ల సబ్ డివిజన్ ఈఈ చల్మారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని కామదానం నుండి కడ్తాల్ మధ్యలో గేట్ వాల్స్, పైప్ లైన్ల మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయని, అందువల్ల సెగ్మెంట్లోని షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్పల్లి మండలాలలో నీటి సరఫరా 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఉండదని తెలిపారు. ఈ విషయం ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలిపారని చెప్పారు. అలాగే చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ కు తెలియజేశారని చెప్పారు. నాలుగు రోజులు ఆదివారం వరకు మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, అందుకు తాము చింతిస్తున్నామని తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

# అమ్మ పేరున నాటుదాం



**ధర్మారం, సెప్టెంబర్,11:మన సాక్షి,**

ధర్మారం మండల్ మోడల్ స్కూల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముందుగా మోడల్ స్కూల్ కి వెళ్లే దారిలో ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోడల్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్, మాట్లాడుతూ ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా ఆరోగ్యంగా వెళ్లాలి అంటే కచ్చితంగా కావలసింది స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన నీరు. అటువంటి గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలి. తద్వారా సకాలంలో వర్షాలు కూడా కురుస్తాయని యువకులకు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మహేష్, మాట్లాడుతూ మొక్కలు నాటడం మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి మొదటి బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్
కార్యదర్శి సిద్ధార్థ రాహుల్, అనుదీప్, యూత్ సభ్యులు ఇర్ఫాన్ రాకేష్ నితిన్ ,యువకులు పాల్గొన్నారు.

# హలో శుభోదయం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 11, మనసాక్షి:-**



దమ్మపేట మండలం నాచారం సీతారాంపురం గ్రామపంచాయతీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హలో శు భోదయం కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వ్యక్తిగత గ్రామాభివృద్ధి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగారు . ఈ క్రమంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తనని సంప్రదించాలని భరోసా ఇచ్చారు అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. నాచారం గ్రామంలో ఎర్ర గొర్ల రాధాకృష్ణ నాగరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మంచినీటి ట్యాంకర్ ను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా దానిని ప్రారంభించి వారి కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జల్లిపల్లి కిషోర్, ఎర్రగుర్ల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్..!

అభినందించిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

**కరీంనగర్ సెప్టెంబర్ 11, మనసాక్షి:**



గత ఆదివారం కరీంనగర్ లో ఓ మహిళ ఆటోలో మరచిపోయిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ ను తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్న తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్ (40) ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం అభినందించి, సన్మానించారు. వేములవాడ నుండి కరీంనగర్ కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరిన క్రమంలో తన బ్యాగ్ ను ఆటోలో మరిచిపోయింది. బ్యాగ్ ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దింపిన స్థలానికి తిరిగి వెళ్లి బ్యాగ్ ను అప్పగించారు. బ్యాగ్ లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఉన్నట్లు సదరు మహిళ తెలిపారు. తన కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉన్నందున, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి తీసుకెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం గురువారం కమీషనర్ కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజేందర్, పదాల రాజమౌళి తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# వారసుడు కావాలనే కోరిక నెరవేరిన వేళ..

కొణిదెల వారి ఇంట వారసుడు జన్మించాడు. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి దంపతులు మగబిడ్డకు జన్మనివ్వడంతో మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. మనవడిని ఎత్తుకుని మురిసిపోయిన చిరంజీవి.. కొణిదెల ఫ్యామిలీలోకి చిన్నారికి స్వాగతం పలుకుతూ ఆశీర్వదించారు. నాగబాబు, పద్మజలు తాతయ్య – నానమ్మలుగా మారారంటూ సంతోషం వ్యక్తం చేశారు.

మెగా ఫ్యామిలీలోకి మరో వారసుడు వచ్చిన సంగతి తెలిసిందే. మెగా కపుల్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి దంపతులు పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. తనకు మనవడు పుట్టడంపై మెగాస్టార్ చిరంజీవి సంతోషం వ్యక్తం చేశారు. కొణిదెల ఫ్యామిలీలోకి చిన్నారికి స్వాగతం పలుకుతూ, తల్లిదండ్రులైన వరుణ్–లావణ్యకు అభినందనలు తెలిపారు. నాగబాబు–పద్మజలు నానమ్మ–తాతయ్యలుగా ప్రమోట్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. బిడ్డ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.

"చిన్నారికి స్వాగతం. కొణిదెల కుటుంబంలో పుట్టిన నవజాత శిశువుకు హృదయపూర్వక స్వాగతం. తల్లిదండ్రులు అయినందుకు వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠికి నా అభినందనలు. నాగబాబు, పద్మజలు గ్రాండ్ పేరెంట్స్ గా ప్రమోట్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. ఆ బిడ్డకు అన్ని రకాల ఆనందం, మంచి ఆరోగ్యం, అందరి ఆశీస్సులు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటున్నాను. మీ ప్రేమ, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ మా బిడ్డను ఉండాలని ఆశిస్తున్నాను" అని చిరంజీవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారితో దిగిన ఫొటోను షేర్ చేశారు.

చిరంజీవి షేర్ చేసిన ఫోటోలో ఆయన ప్రేమగా తన మనవడిని ఎత్తుకొని కనిపిస్తున్నారు. పక్కనే ఉన్న వరుణ్ తేజ్ తన కుమారుడిని చూస్తూ సంబరపడిపోతున్నారు. చిరు ఆ బిడ్డవైపే చూస్తూ మురిసిపోతున్నారు. 'బ్రహ్మ ఆనందం' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చిరంజీవి తనకు వారసుడు కావాలనే తన మనసులోని కోరిక వెలిబుచ్చారు. ఇప్పుడు మెగాస్టార్ కళ్లలో ఆనందం చూస్తుంటే, కొణిదెల వారసుడు కావాలనే ఆయన కోరిక నెరవేరునట్లు ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# కళ్లు చెదిరే రేటుకి 'అఖండ 2'

నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'అఖండ 2: తాండవం'. 'అఖండ' సీక్వెల్ గా రూపొందుతున్న ఈ పాన్ ఇండియా సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వీరిద్దరి కాంబోలో గతంలో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌లుగా నిలిచాయి. దీంతో 'అఖండ 2'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీనికి తగ్గట్టుగానే ఈ మూవీ ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడైనట్లుగా వార్తలు వస్తున్నాయి.

'అఖండ 2: తాండవం' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ దక్కించుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. రూ. 80 – 85 కోట్ల మధ్య డీల్ క్లోజ్ అయినట్లుగా టాక్ నడుస్తోంది. సినిమాపై నెలకొన్న హైప్ దృష్ట్యా భారీ రేటుకు ఓటీటీ రైట్స్ తీసుకోడానికి నెఫ్ ఫ్లిక్స్ వెనకాడలేదని అంటున్నారు. బాలయ్య నటించిన 'డాకు మహారాజ్' సినిమా డిజిటల్ హక్కులను కూడా నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.



# సితార చెంతకు తండేల్ డైరెక్టర్..



భారతీయ చిత్ర పరిశ్రమలో మైథలాజికల్ చిత్రాల ట్రెండ్ కొనసాగుతుండగా, సితార ఎంటర్టైన్మెంట్స్ 'వాయుపుత్ర' పేరుతో భారీ యానిమేషన్ చిత్రాన్ని ప్రకటించింది. 'మహావతార్ నరసింహ' సంచలన విజయం సాధించడంతో, నాగవంశీ అదే తరహాలో హనుమంతుడి కథతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో 2026 దసరాకు విడుదల కానుంది.

ఇండియన్ సినిమాలో గత కొన్నేళ్లుగా మైథలాజికల్, హిస్టారికల్ చిత్రాల ట్రెండ్ నడుస్తోంది. పురాణాలు, ఇతిహాసాలు, చారిత్రాత్మక కథలతో తెరకెక్కిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ విజయాలు సాధిస్తున్నాయి. అందుకే ఫిలిం మేకర్స్ అందరూ అలాంటి సినిమాలు తీయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. భారీ బడ్జెట్లు ఖర్చు చేయడానికి నిర్మాతలు రెడీ అయిపోతున్నారు. ఇటీవల యానిమేషన్ లో తీసిన 'మహావతార్ నరసింహ' ఎంతటి సంచలనం సృష్టించిందో మనం చూశాం. రూ. 40 కోట్లతో రూపొందించిన ఈ చిత్రం.. రూ. 320 కోట్లకు పైగా వసూళ్లను సాధించి భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన యానిమేషన్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో ఇప్పుడు టాలీవుడ్ ప్రొడ్యూసర్ నాగవంశీ కూడా అదే తరహాలో ఓ కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు.సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో 'వాయుపుత్ర' అనే పేరుతో తాజాగా ఓ భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు.

ఇది కేవలం మరొక సినిమా మాత్రమే కాదని, ఇది ఓ అద్భుతమైన దృశ్య కావ్యమని పేర్కొన్నారు. "మన చరిత్ర యొక్క ఆత్మ నుంచి, మన ఇతిహాసాల పుటల్లో నుంచి పుట్టిన ఒక గొప్ప లెజెండ్ కథతో వస్తోంది. 'వాయుపుత్రబీ కేవలం సినిమా కాదు.. ఇది పవిత్ర దృశ్య కావ్యం. యానిమేషన్‌లో తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల అవుతుంది" అని మేకర్స్ తెలిపారు. 2026 దసరా పండక్కి ఈ ఎపిక్ మూవీని థియేటర్లలో ఎక్స్ పీరియన్స్ చేయండి అని పోస్ట్ పెట్టారు. 'వాయుపుత్ర' చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించనున్నారు. దీనికి చందూ మొండేటి దర్శకత్వం వహించనున్నారు. హనుమంతుడి కథతో యానిమేషన్ లో ఈ సినిమాని తెరకెక్కించనున్నారని చిత్ర బృందం సోషల్ మీడియాలో లాంచ్ చేసిన పోస్టర్ తో క్లారిటీ వచ్చేసింది.

# రూ.30 కోట్ల బడ్జెట్.. రూ 200 కోట్ల కలెక్షన్స్..



భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో మూవీగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'కొత్త లోక 1: చంద్ర'. కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని వేఫేరర్ ఫిలిమ్స్ బ్యానర్ పై మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించారు. తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ విడుదల చేశారు. ఇటీవలే థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా.. బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. మలయాళ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది.

డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో 'లోకా చాప్టర్ 1: చంద్ర' చిత్రం తెరకెక్కింది. ఆగస్టు 29న మలయాళంలో రిలీజ్ అయింది. ఆ తర్వాత తెలుగులో 'కొత్త లోక 1: చంద్ర' పేరుతో విడుదలైంది. హిందీలోకి కూడా డబ్ చేయబడింది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా మొదటి వారంలోనే రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలనం సృష్టించింది. 10 రోజుల్లో రూ.160 కోట్లు వసూలు చేసింది. తాజాగా ఈ చిత్రం రూ. 200 కోట్ల క్లబ్ లో చేరినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా 13 రోజుల్లో రూ. 202 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టినట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. 'లోకా చాప్టర్ 1: చంద్ర' చిత్రానికి రూ.30 కోట్ల బడ్జెట్ ఖర్చు అయినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. రెండు వారాల్లోనే రూ. 200 కోట్లు వసూలు చేసి దుల్కర్ సల్మాన్ కు భారీ లాభాలను తెచ్చిపెట్టింది. ఇప్పటి వరకూ మలయాళ చిత్ర పరిశ్రమలో ఎంపురాన్', 'మంజుమ్మెల్ బాయ్స్', 'తుడరమ్' సినిమాలు మాత్రమే రూ.200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టాయి. ఇప్పుడు లేటెస్టుగా 'కొత్త లోక 1: చంద్ర' చిత్రం రెండు వందల కోట్లకు పైగా వసూలు చేసి, మాలీవుడ్‌లో అత్యధిక గ్రాస్ సాధించిన సినిమాల లిస్టులో 4వ స్థానానికి చేరుకుంది. అలానే ఈ ఏడాది హయ్యెస్ట్ కలెక్షన్స్ అందుకున్న మూడో మలయాళ చిత్రంగా నిలిచింది. ఈ వారం లోనూ మలయాళంలో 'లోకా చాప్టర్ 1: చంద్ర' సందడి కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మరోసారి చిక్కుల్లో నయనతార..
# మద్రాస్ హైకోర్టు నోటీసులు..





నయనతార జీవితంపై రూపొందిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' వివాదాల్లో చిక్కుకుంది. 'చంద్రముఖి' సినిమాలోని సన్నివేశాలను అనుమతి లేకుండా ఉపయోగించారని ఏబీ ఇంటర్నేషనల్ కోర్టును ఆశ్రయించింది. ఆ సన్నివేశాలు తొలగించాలని, లేదంటే రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, మద్రాస్ హైకోర్టు టార్క్ స్టూడియోస్ కు నోటీసులు జారీ చేసింది.

అగ్ర కథానాయిక నయనతార జీవితంపై 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ రూపొందిన సంగతి తెలిసిందే. గతేడాది నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ చేయబడిన ఈ డాక్యుమెంటరీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. అదే సమయంలో వివాదాలు కూడా చుట్టుముట్టాయి. అనుమతి లేకుండా తన సినిమాలోని ఫుటేజీ ఉపయోగించారంటూ అప్పట్లో ధనుష్ కోర్టు మెట్లు ఎక్కడం సంచలనంగా మారింది. అయితే డాక్యుమెంటరీ వచ్చిన పది నెలలు గడుస్తున్నా వివాదాలు మాత్రం ఆగడం లేదు. తాజాగా నయన్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. 'చంద్రముఖి' సినిమాలోని కొన్ని సన్నివేశాలను అనుమతి లేకుండా నయనతార డాక్యుమెంటరీలో ఉపయోగించడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. ఈ ,యూవీ కాపీ రైట్స్ కలిగి ఉన్న ఏబీ ఇంటర్నేషనల్ అనే సంస్థ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ సీన్స్ తొలగించాలని, లేదంటే రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా ఇంకా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ స్ట్రీమింగ్ అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.

ఏబీ ఇంటర్నేషనల్ దాఖలు చేసిన పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. 'చంద్రముఖి' ఫుటేజీని డాక్యుమెంటరీ నుంచి డిలీట్ చేయాలని, ఇప్పటివరకూ స్ట్రీమింగ్ ద్వారా ఎంత సంపాదించారో వివరాలు సమర్పించేలా ఆదేశించాలని ఏబీ ఇంటర్నేషనల్ కోర్టుని కోరింది.



# దుల్కర్ సల్మాన్‌కు జోడీగా..

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే దాదాపు మూడేళ్ల తర్వాత మళ్ళీ తెలుగు తెరపై మెరవనుంది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ DQ41లో పూజాహెగ్డే హీరోయిన్‌గా ఎంపికైంది. రవి నేలకుడిటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. చిత్ర యూనిట్ విడుదల చేసిన వీడియోలో పూజా, దుల్కర్ ల మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రం తెలుగుతో పాటు పలు భాషల్లో విడుదల కానుంది.

బుట్టబొమ్మ పూజా హెగ్డే తెలుగు తెరపై కనిపించి మూడేళ్లు దాటిపోయింది. అప్పట్లో కొన్నేళ్లపాటు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణించినకు ఈ బ్యూటీకి ఇటీవల కాకాలంలో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. తమిళ, చిత్రాల్లో మంచి ఆఫర్స్ వస్తున్నాయి కానీ, తెలుగులో మాత్రం చేతికొచ్చిన ప్రాజెక్ట్స్ కూడా వెనక్కి వెళ్లిపోతున్నాయి. ఇలాంటి టైంలో ఓ క్రేజీ మూవీలో పూజా హెగ్డే ఛాన్స్ కొట్టేశారు. ఓ పాన్ ఇండియా సినిమాలో దుల్కర్ సల్మాన్ కు జోడీగా కనిపించనున్నారు.

SLV సినిమాస్ బ్యానర్ లో దుల్కర్ సల్మాన్ హీరోగా ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది ఆయన కెరీర్ లో 41వ చిత్రం. ప్రస్తుతానికి DQ41 అనే వర్కింగ్ టైటిల్ తో పిలుస్తున్నారు. చాలా రోజుల క్రితమే సెట్స్ మీదకు వెళ్లిన ఈ సినిమా.. సైలెంట్‌గా షూటింగ్ జరుపుకుంటోంది. ఇందులో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుందనే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమెకు వెల్కమ్ చెబుతూ ఓ స్పెషల్ వీడియోని పంచుకున్నారు.

పూజా హెగ్డే షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు తెలియజేస్తున్న ఈ మేకింగ్ వీడియో ఆకట్టుకుంటోంది. ఇందులో హీరో దుల్కర్ సల్మాన్ కూడా ఉన్నారు. పూజ స్కూటీ నడుపుతుండగా, దుల్కర్ ఆమె వెనుక కూర్చుని ఉన్నారు. ఈ సీన్ వారిద్దరి మధ్య మ్యాజికల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. ఇద్దరూ తొలిసారిగా కలిసి నటిస్తున్నారు. స్క్రీన్ పై జంట అందంగా కనిపించింది. బ్యాగ్రౌండ్ లో వచ్చే మ్యూజిక్ కూడా బాగుంది. ఆహ్లాదకరమైన వాతావరణంలో DQ41 షూటింగ్ జరుగుతున్నట్లు ఈ వీడియో చూస్తే అర్థమవుతోంది. దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి రవి నేలకుడిటి దర్శకత్వం వహిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అనయ్ ఓం గోస్వామి డీవోపీగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీ గా రెడీ అవుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.